# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*



PICNIC
JULY 24
P. 19

BEST WISHES FOR TANA YOUTH CONFERENCE.

SHORT STORY COMP-ETITION
P. 18

Non-Profit
Org.
Bulk Rate
US Postage
PAID

JULY 1988

ADDRESS CORRECTION REQUESTED

# We May Not Be Legendary Yet . . .
# But We Will Be.

## WE ARE THE NEW APPLIANCE STORE IN QUEENS THAT OWES YOU EVERYTHING IT KNOWS.

We know which TV, which VCR, which refrigerator and telephone
will make your home or office more enjoyable.
And we can suggest the best to fit your very personal needs—110 or 220.
But most of all, we know the value of prices that are real.

So Step Into

**ATIF**

---

**ENTERPRISES**

& Choose Your

## WORLD CLASS APPLIANCE BUYING

ASK FOR BABU NARSIAH

70–20 35th Avenue, Jackson Heights, NY 11372
Mon. to Sun. 10:30 to 7:30 All Major Credit Cards Accepted
IN NY CALL: (718) 565–8574
OUT OF NY CALL TOLL FREE: 1–800–331–7503

---

Specializing in transfer of residence.

మీ అభిరుచికి సరిపడే ఎలక్ట్రానిక్స్ వస్తువులకై
సరసమైన సంతృప్తికరమైన ధరలకై
శ్రీ నరసయ్య (బాబు) ను సంప్రదించండి.

"నీకెందుకూ, డబ్బు నే చూసుకుంటాను కదా, ఆ హీరోనే వుంది... ఫ్లాపయిపోతుందనా భయం, నీ డబ్బు నీకందుతుంది కదా! నీ కెందుకు? మళ్ళీ మాటాడుకుందాం, సరే" ఫోన్ పెట్టేసి, మీసా లను సగర్వంగా దువ్వుతూ కారు కేసి నడిచాడు సదా నందం.

అతనికి తెలుసు, ఫిల్మ్ ఇండస్ట్రీ తనవేపు నిర్ఘాంత పోయి చూస్తుందని. ఫ్లాపయిన సినిమాల హీరోనూ,

# హౌస్‌ఫుల్

హీరోయిన్‌నూ, సంగీత దర్శకుడినీ పెట్టి ధైర్యంగా ఫ్లాపయే సినిమా తీస్తున్నాడన్న కీర్తి పెరిగింది. ఎన్ని విస్కీ బాటిళ్ళ తలలెగిరితే, ఈ తలలో ఈ ఆలోచన వచ్చిందో ఎవరికిమాత్రం తెలుసు.

ఇండస్ట్రీలో అయిపులేకుండా పోయిన 'హరికృష్ణ'ను హీరోగా, 'కవిచిత్ర'ను హీరోయిన్‌గా ఎన్నుకోగానే అందరూ అడిగేశారు—

'పిక్చర్ మీద నమ్మకం వుండే తీస్తున్నారా?' అని. అది విని నవ్వుకున్నాడు చిద్విలాసమూర్తి సదానందం. చక్రనాథ్‌ను సంగీత దర్శకుడిగా పెడితే ఆ సినిమా నాలుగురోజులైనా ఆడదన్నారు. పాతబస్తీలో నీళ్ళ వాన్ దగ్గర గొడవలా వుంటుంది అతని వాయిద్యాల ఘోష. ఏ వాయిద్యమూ సరిగా వినపడదు. డైరెక్టర్‌కీ, మిగతా వాళ్ళకీ సినిమా విజయంపై నమ్మకం లేకపోయినా మా డబ్బు మాకు వచ్చింది కదా మాకెందుకని ఏమీ అనక ఊరుకొన్నారు. సినిమా పాటల రచయిత దగ్గర విస్కీ వాసనలా గుప్పుమంది ఈయన ఫ్లాప్ చిత్ర నిర్మాణ విషయం.

నిజానికి ఏదో పేద పెట్టుబడిదారయితే ఇంత సాహసించేవాడుకాదు. సదానందం ఆస్తి వివరాలు ఆ బీరువాలకు, బ్యాంకులకే తెలుసు. ఇలాంటివి మూడు తీసినా అతనికి చీమకుట్టినట్టయినా వుండదని అందరూ అనుకొన్న విషయమే. ఉదయమే అసిస్టెంట్ డైరెక్టర్‌తో డైరెక్టర్ చెప్పించాడు, టాప్ హీరో వజేంద్ర దగ్గర కాళ్ళు పట్టుకొనయినా కాల్‌షీట్ సంపాదిస్తాను, హరి కృష్ణను మారుద్దామని. అది వినగానే సదానందం అన్నాడు, 'మార్పు అంటూ జరిగితే మీ విషయంలోనే' అని. అది విన్న డైరెక్టర్ తారెత్తి మళ్ళీ ఆ మాటెత్తలేదు.

ఈజీ ఛైర్లో కూర్చుని పేపర్ చదువుతున్న సదానందం దగ్గరికి ఓ వార్త చేరింది, ఫిల్మ్ ముప్పావు భాగం అయిపోవచ్చిందని. సదానందానికి ఏమీ తోచలేదు. తనుకొన్న ప్రకారం ఇంకా సాడిగిస్తే బావుంటుంది. ఏం చేయాలా అని ఆలోచిస్తున్న సమయాన అతని చిన్న కొడుకు దగ్గరికి వచ్చాడు. అతని చేతిలో ముక్కలైన దేశం పటం వుంది. అది చెక్కతో చేసినది. అన్ని ముక్కలూ కలిపితే దేశంగా తయారవుతుంది. ఎంతో ప్రయత్నించాడు, ఎంతకీ ఒక కొలిక్కి రావడంలేదు. ముక్కలు అర్థం పర్థం లేకుండా వున్నాయి. కోపంతో వాటిని నేలకేసి విసిరికొట్టాడు. విసుగ్గా తల కణతల వద్ద అదిరిపోతుంటే రుద్దుకుంటూ కూర్చున్నాడు. ఏడుస్తూ పోతున్న పిల్లవాడు, ముక్కలుగా వున్న దేశం రెంటినీ చూస్తుంటే బ్రహ్మాండమైన ఐడియా తట్టింది. ఒక్క ఉదుటున లేచి ఫోనందుకున్నాడు. రింగ్ చేస్తుంటే కాలరెగరేయాలనిపించింది తన ఐడియాకి. "ఆ డైరెక్టర్....మొన్నోమారు స్టూడియోలో న్యూస్‌రీల్ ముక్కలు, వేరే చెత్త ఫిల్మ్ ముక్కలూ చూసాను. అవన్నీ మనం తీసే సినిమాలో అక్కడక్కడ అతికించి... ఆ.. అవునయ్యా.. అలాచేసి కలువు. నాకు తెలుసు ఏమవుతుందో... అంతే... సొంతంత్రం వచ్చే సెయ్" ఫోన్ పెట్టేసాడు. డైరెక్టర్ ముఖం ఎలా వుంటుం దో తనూహించగలడు. కాని తప్పదు మరి. తను నాలుగు రోజులు బొంబే వెళ్ళాలి.

***  ***  ***

ఫోనందుకొని విలాసంగా కుర్చీలో కూర్చుని అడి గాడు సదానందం. "ఏమయింది? ఫిల్మ్ రిలీజ్ చేసారట కదా, అవును అందుకే నీకు ముందే అన్ని పవర్స్ ఇచ్చానుకదా! సరే రిజల్ట్ ఎలా వుంది?" సదానందం గుబురు మీసాలవెనక దరహాస వీచిక కదులుతుంది. ఈ సినిమా ఫ్లాపయితే ఇన్‌కంటాక్స్ అధికారుల వల నుండి జారొచ్చు. లెక్కల్లో గందరగోళం చేయవచ్చు. ఎంత రిస్క్ తీసుకున్నాడు తను రిజల్ట్‌కై.

డైరెక్టర్ కనుక్కుంటున్నాడల్లే వుంది. ఆలోచిస్తున్నాడు సదానందం. "గుడ్ న్యూస్ సర్! రాయలసీమ, ఆంధ్ర, తెలంగాణాల్లో నాలుగు రోజుల్నుండీ హౌస్‌ఫుల్ కలెక్షన్లతో నడుస్తోందట. వింటున్నారా సార్, ఎక్కడ చూసినా హౌస్‌ఫుల్ మాటే. నాకే మాట రావడంలేదు సార్! మాటలు వినపడడంలేదు సదానందానికి. అతని కళ్ళ ముందు వికటాట్టహాసంతో ఇన్‌కంటాక్స్ అధికారులు కనిపిస్తున్నారు. అలుక్కుపోయిన కళ్ళకు అంతా ఇన్‌కంటాక్స్ లెక్కలే కనిపిస్తున్నాయి.

— పి.మధుసూదన బ్రా




# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడు మాసపత్రిక

సంపుటి: 5 జూలై 1988 సంచిక: 7

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
**(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)**
3 Darby Road, Somerset, NJ 08873

తెలుగు కళాసమితి



**Board of Trustees**
**1988 & 1989**

**President**
Mr. Rama K. Chalikonda
(201) 873-2420

**Vice President & Chairperson, Community Affairs**
Mr. Mahesh Saladi
(718) 458-6290

**Secretary**
Dr. V. Rajarao Bandaru
43 Church Lane
East Brunswick, NJ 08816
(201) 821-4268

**Treasurer**
Mr. Krishna Vemuri
(201) 249-8468

**Committee Chairpersons**

**Annual Events**
Ms. Madhavi Vemuri
(201) 251-4983

**Membership Services**
Ms. Prema Reddy
(201) 876-9138

**Special Programs**
Dr. M.D.N. Rao
(201) 627-8245

**Philanthrophic Projects**
Ms. Vijayalakshmi Chimmiri
(718) 445-6098

**Youth Activities**
Ms. Bharathi Kintala
(201) 580-0991



**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
(201) 463-0876



**We acknowledge with thanks the Editors of Andhra Jyothi Telugu weekly and Wisdom magazines for allowing us to publish material from their magazines.**


## ఈ సంచిక గురించి:

జూన్ 2,3వ తేదీలలో డిట్రాయిట్ నగరం లానాంతరప్పన డిట్రాయిట్ తెలుగు సంఘం వారు యువజన సమాఖ్య జరుపబోవు సందర్భములో యువతరానికనుగుణంగా ఈ సంచిక ప్రచురింపబడింది. తెలుగుకళాసమితి యువతరానికి, పిల్లలకు ఎన్నో కార్యక్రమములు నడుపుతున్నది. శ్రేష్టమైన 20 ప్రశ్నలు, జవాబులు, వివాహ ప్రకటనలు, PENPAL కనెక్షన్, వ్యాస, వక్తృత్వ, కథారచన పోటీలు, వనవిహార కార్యక్రమములు, గళ్ళనుడికట్టు మొదలైనవెన్నో. తెలుగుజ్యోతి ప్రతినెలా వెలువడుతుంది. తెలుగు కళాసమితిలో చేరిన సభ్యులకు తెలుగుజ్యోతి ఉచితముగా పంపబడుతున్నది. సభ్యత్వ దరఖాస్తు 35వ పేజీలో ఉన్నది. గత నాలుగున్నర సంవత్సరములుగా క్రమం తప్పకుండా ప్రతినెలా వెలువడుతున్నది. యువతీయువకుల సమస్యా పరిష్కారం, మన సాంప్రదాయములను పూర్చిన వ్యాసాలు ఇందులో కలవు. ఈ పత్రికను ఉపయోగించుకోవడం, వారికి తగినరీతిగా మలచుకోవడం మీ చేతుల్లో ఉన్నది. ఈ సదవకాశమును ఉపయోగించుకొండి ——— // కి.ర. //

శ్రీ వంశీ రామరాజు, శ్రీ దైవజ్ఞ శర్మ గారల పర్యటన వివరాలు 33వ పేజీలో చూడండి.

## విషయసూచిక:


1. హాస్పిటల్ ... కథ
2. ఈ సంచిక గురించి .... కి.ర. ........ 3
3. దెబ్బకు దెబ్బ ... పోటీ కథ ... ఎ. రామలక్ష్మి ........ 4
4. ఉగాది పోటీ కథల ఫలితాలు ........ 5
5. KURAO-JYOTHI RAO AWARD DETAILS ........ 6
6. ఆత్మవిశ్వాసి ... పోటీ కథ ... ఎ. సువర్ణ ........ 7
7. 20 QUESTIONS .... KURAO ........ 8,9
8. గళ్ళనుడికట్టు ... బంగారు సరోజినీదేవి ........ 11
9. ఇదిపరిష్కారమా? ... కథ ... తెన్నేటి సుధ ........ 12
10. PEN PAL CONNECTION ........ 13,14,15
11. LETTERS ........ 16
12. SHORT STORY COMPETITION ........ 17
13. వనవిహార కార్యక్రమము ........ 18
14. సానుభూతి ... పోటీ కథ ... న్యాయపతి కమలా రాంజీ ........ 19
15. మందారమకరందాలు ... సినారె ........ 20,21
16. పరిష్కారం ... నాటిక ... నందివాడ పృథ్వీబాయి ........ 21
17. నారీప్రబోధగీతం ... కనకారావ్ సలాడి ........ 22,23,24
18. కన్నులేకేకంటుమిన్నులేలే ... నందివాడ భీమారావు ........ 24
19. HINDU RELIGION ... VENKAT KANUMALLA ........ 24
20. MATRIMONIAL ........ 25
21. మృగరాజులో ముఖాముఖి ... గేయం ... ఇందిర ........ 27
22. తిరిగిన పల్లకి ... సత్యం శంకరమంచి ........ 29
22. YOUR TAXES ... DAMA VENKAIAH ........ 30
23. బుజ్జిబుల్లి (పురి) ... పోటీ కథ ... రమ స్వామి ........ 31
24. ఆలోకరి బిడుకు ... ఝాన్సీ కె.వి. కుమారి ........ 32
25. ANSWERS TO 20 QUESTIONS ........ 32
26. QUESITON OF THE MONTH ........ 33
27. శ్లోకాలు ........ 33


... జూలై నెల స్వాతంత్ర్యమునకు చిహ్నం ...


*EDITORIAL COMMITTEE:* Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V.R. Chary, Mr. Venakaiah Dama, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K.V. Rao, Dr. M.D.N. Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.



Ad Donations: Cover Pages: $400, Full Page: $300, ½ Page: $175, ¼ Page: $100 per year. Year Starts in January. We will prorate the rates to December usually.

*PLEASE PATRONIZE OUR ADVERTISERS......*


ముఖచిత్రం:
భావి తరం
— సత్య_మురళీధర్


**The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or the Telugu Fine Arts Society.**

తెలుగు కళాసమితి, న్యూజెర్సీ వారి 1988 విభవ మినీ కథల పోటీలో రూ. 300లు గెలుపొందిన కథ 2




# దెబ్బకు దెబ్బ

ఎ. రామలక్ష్మి

ఉదయం 10 గంటల 30 నిమిషాలకు బ్యాంకులో ప్రవేశించాడు ఝూం ఝూం హెయిర్ కటింగ్ సెలూన్ ప్రొప్రయిటర్ కమ్ వర్కర్ చిదంబరం బెంగుళూరులో చదువుతున్న తన తమ్ముని పేర డ్రాఫ్టు పంపటానికి.

"ఆరు వందల రూపాయిలకు కమీషన్ ఎంత సార్?" క్యాషియర్ రమణను అడిగాడు చిదంబరం.

"అయిదు రూపాయిలు."

"అయిదు వందల వరకు ఎంతండి?"

"రెండు రూపాయిలు."

వెంటనే అయిదు వందలకు ఒకటి, వంద రూపాయిలకు మరొకటి రెండు అప్లికేషన్ ఫారంలు నింపి మొత్తం ఆరు వందల నాలుగు రూపాయిలు ఇచ్చి కమీషన్‌లో ఒక్క రూపాయి మిగుల్చుకొని క్యాషియర్ వైపు గర్వంగా చూశాడు చిదంబరం. అతని ముఖం మహా ఆనందంతో వెలిగిపోవటం గమనించాడు క్యాషియర్ రమణ.

ఆదివారం బ్యాంకు స్టాఫ్ నలుగురు తమ తమ కొడుకులతో సెలూన్‌లో ప్రవేశించారు. వీళ్ళందరిని చూడగానే సంతోషంతో వినయంగా ఆహ్వానించాడు ఝూం ఝూం హెయిర్ కటింగ్ సెలూన్ ప్రొప్రయిటర్ కమ్ వర్కర్ చిదంబరం.

"చెప్పండి సార్ కటింగ్ వెయ్యాలా?"

"అక్కర లేదు, మా పిల్లలకు కటింగ్ వెయ్యి, మాకు గడ్డం మాత్రమే వెయ్యి" అంటూ అందరూ కుర్చీల్లో కూర్చొన్నారు.

చిదంబరం చక చకా ఆ కార్యక్రమాలు పూర్తి చేసిన తర్వాత రమణ పదునాలుగు రూపాయిల చిదంబరం చేతిలో వుంచాడు.

అదేంటి సార్ కటింగ్‌కు ఒకటికి మూడు రూపాయిల చొప్పున పన్రెండు రూపాయిలు, గడ్డానికి ఒక్క రూపాయి యాభై పైసల చొప్పున నాలుగు గడ్డాలకు ఆరు రూపాయిలు, మొత్తం పద్దెనిమిది రూపాయిలు అవుతుం"దని చెప్పాడు తెల్లమొహం వేస్తూ చిదంబరం.

"షేవింగ్‌కు, గడ్డంకు ఎంతని వ్రాశావు అక్కడ' అని రేట్ల బోర్డు వైపు చూపుతూ అడిగాడు క్యాషియర్ రమణ చిదంబరాన్ని.

"మూడు రూపాయిలు సార్".

"నాలుగు షేవింగ్, కటింగ్‌లకు ఎంతవుతుంది"

"పన్రెండు రూపాయిలు సార్"

మరి సరిపోయింది కదా అని నవ్వుతూ నల్గురు తమ పిల్లలతో సెలూన్ నుండి బయటపడ్డారు.

క్రిందటి రోజు బ్యాంకులో డ్రాఫ్టు కట్టటంలో రూపాయిల మిగుల్చుకొన్నప్పటి చిదంబరం ముఖంలోని ఆనందం, ఇప్పటి బ్యాంకు వాళ్ళ దెబ్బతో బాధలోనికి మారిపోయింది.

తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) వారి బహుమతి పొందిన కార్టూను




తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) వారి బహుమతి పొందిన కార్టూను




విమర్శక పోటీ: తెలుగు కళాసమితి, ఆంధ్రజ్యోతి కలిసి నిర్వహించిన, 1988 ఉగాది మినీ కథల పోటీకి ఎన్నో కథలు వచ్చాయి. 12 కథలకు 300రు. చొప్పున, 6 కథలకు 150రు. చొప్పున ఇవ్వడమైనది. కథలు సామాన్యంగా సమకాలిక పరిస్థితులబట్టి యేర్పడుతాయి. ఈ బహుమతి కథలు 18 చదివి విమర్శనాత్మకమైన వ్యాసం వ్రాయండి. వచ్చిన ఎంట్రీలన్నింటిలోనే ప్రచురిస్తాము. ఉత్తమమైన వాటికి తగిన ప్రతిఫలం ఇవ్వబడుతుంది. మొదటి కథ మే 1988 వ సంచికలో ప్రచురింపబడింది. వ్యాసములను ఎడిటర్ చిరునామాకు పంపించండి. — సం॥

## ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక

# తెలుగు కళాసమితి న్యూజెర్సీవారి
# 1988 విభవ ఉగాది మినీ కథల పోటీ ఫలితాలు

తెలుగు కళాసమితి న్యూజెర్సీవారి ఉగాది మినీ కథల పోటీకి సుమారు పదిహేనువందలకు పైగా కథలు వచ్చాయని తెలియజేయడానికి సంతోషిస్తున్నాము. ఈ పోటీకి న్యాయ నిర్ణేతలుగా ఆంధ్రజ్యోతి సచిత్రవార పత్రిక సంపాదక వర్గంతోపాటు శ్రీయుతులు సైమల్,ఘండికోట బ్రహ్మాజీరావు, ప్రసాదార్క వ్యవహరించారని తెలియజేయడానికి సంతోషిస్తున్నాము. ఈ పోటీకి వచ్చిన కథలలో కొత్త రచయితలు బాగా వైవిధ్యం కల రచనలు చేశారు. సామాజిక దృక్పథం, సామాజిక చైతన్యం యువ రచయితలలో బాగా వున్నట్టు కనిపిస్తోంది. సామాజిక స్పృహ పేరిట మూసపోసినట్లు వుండే భయంకరమైన యితివృత్తాలకు కాలం చెల్లిందని యీ రచయితలు చక్కగా రుజువుచేశారు. వీరికి మా అభినందనలు.

### 12 కథలకు 12 x 300 - రు. 3,600

1. అసంతృప్తి -ఆర్. సత్యానందం, అద్దంకి
2. చరిత్ర -శశిధర్, బెంగుళూరు
3. కొంతమంది యువకులు -అమళ్ళదిన్నె పద్మజాశర్మ, అనంతపురం
4. ట్రంకుపెట్టె -కొండా కుసుమకుమారి, మచిలీపట్నం
5. దొంగ ముద్దు -'ఆశ్లేష' ఎం.వి. సుబ్బారావు, భీమవరం
6. కంకులదొంగ -కాసి పల్లె వెంకటసుబ్బారెడ్డి, కావలి
7. జవాబు లేని ప్రశ్న -రామస్వామి, విశాఖపట్నం
8. ఆత్మవిశ్వాసి -ఎ. సువర్ణ, బెంగుళూరు
9. దెబ్బకు దెబ్బ -ఎ. రామలక్ష్మి, వనపర్తి
10. సానుభూతి -న్యాయపతి కమలారాంజీ, బరంపురం
11. ఒక్క బొచ్చ -పెనుమాక నాగేశ్వరరావు, గుంటూరు
12. స్పందన -పీసపాటి.చంద్రశేఖర్, కాకినాడ

### ఆరు కథలకు 6 x 150 - రు. 900

1. బొట్టు -ఎస్. రహ్మత్ బాషా, రాయచోటి
2. అజాతశత్రువే అలిగిననాడు -పి. వెంకట్రామిరెడ్డి, అగ్రికో తిరుపతి
3. రెండు తోకల పిట్ట -మధు, ఎస్.పి., హైదరాబాద్
4. మందు -పాటిబండ్ల రజని, తిరువూరు
5. ఇది కథ కాదు -కొల్లూరు కోటేశ్వరరావు, మద్రాసు
6. కాకి -ఇంగువ అన్నపూర్ణ, హైదరాబాద్

### 50 రూపాయిల బహుమతి పొందిన కార్టూనిస్టులు

1. సదానంద, పాకాల 2. కృత్తిక, మద్రాసు 3. పి. సాయికృష్ణ, కోవూరు 4. దేవి, విజయవాడ 5. కాటూరి, నూతక్కి. 6. రాగతిపండరి, విశాఖ 7. శివ్, గన్నవరం 8. పద్మావతి, విజయవాడ 9. శ్రీనివాస్, తెనాలి 10. పి. సాయికృష్ణ, కోవూరు 11. బొమ్మన్, ఏలూరు 12. ఎ.వి.ఎం., విజయవాడ

* ఈ కథలను వరుస క్రమంలో ప్రకటిస్తాము. ఈ ప్రకటన కాక మరే ఉత్తరాలు బహుమతి గ్రహీతలకు వ్రాయడం లేదు. కార్టూన్ విజేతలకు, కథలకు బహుమతులు పొందినవారికి వారి వారి బహుమతుల మొత్తాలు తెలుగు కళాసమితి, న్యూజెర్సీవారి నుంచి అందగానే వెంటనే పంపించే ఏర్పాట్లు చేస్తాము.

ఈ పోటీలో సాధారణ ప్రచురణకు ఎన్నికైన కథల జాబితా తర్వాత ప్రకటిస్తాము.

—ఎడిటర్.



తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) వారి బహుమతి పొందిన కార్టూను

## ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక

తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) 1988 ఉగాదికి నిర్వహించిన మినీ కథల పోటీలో [illegible]

### సాధారణ ప్రచురణకి ఎన్నికైన కథలు

1. దేముడు కొడతాడు - బోడపాటి రమేష్, ఏలూరు.
2. నిర్లర - కె. రాజయ్య, వెరుకూరు.
3. ఆ తోటకు వసంతం రాదు - పైడిపాల, అమలాపురం.
4. కుక్కలు - దేవరకొండ గంగాధర రామారావు, కల్‌మల్ చెరువు.
5. తమసోమా - పరేష్, ఎన్. దోషి, తణుకు.
6. వింత మార్పు - గిడుగు రాజేశ్వరరావు, హైదరాబాద్.
7. డియర్ - ఇందూ రమణ, సింహాచలం.
8. ప్రతిపక్షం - కొంపెల్ల విశ్వం, మద్రాసు.
9. మనిషి - ఎం. సత్యకళ, విశాఖపట్నం.
10. దొంగలు - షి. సాపిరెడ్డి, రామగోపాలపురం.
11. రాయల్‌వుడ్ - జగన్నాయకి, నిడదవోలు.
12. కాకి- కోకిల - అంగర వెంకట శివప్రసాదరావు, విశాఖపట్నం.
13. ఈ కాలం నాటి - ఎం. సోమశేఖరాచార్యులు, విజయనగరం.
14. విలువలు- వారణాసి నాగలక్ష్మి, బెంగుళూరు.
15. అమ్మా నేను స్కూలు కెళ్ళనే - ఎం. నిర్మల, నెల్లూరు.
16. ప్రతిఫలం - కె.వి.వి. సత్యనారాయణ, కోరుకొండ.
17. సైట్ డ్యూటి - డాక్టర్ వి. చంద్రశేఖర్, గుంటూరు.
18. చేతన గురువులు- రతన్‌బాబు, కోలంక.
19. జాతి నిర్మాతలు: క్రొవ్విడి నాగశమంతకమణి, అమలాపురం.
20. అనగనగ ఒక వూరు: సరాణిత్, పులివెందుల.
21. అసంకల్పితం - కె. కోదండరామయ్య, హైదరాబాద్.
22. ఆదర్శానికి ఆవలవైపు - సోమయాజుల సోదరులు, విజయనగరం.
23. మూతిలోని కప్ప- శేషశాయి, కడప.
24. బలి - విశ్వనాథ గణపతిరావు, విశాఖ.
25. బంగం - డాక్టర్ పి.వి. రమణ, బయ్యారం.
26. నన్ను మన్నించు నాన్నా - పి.వి.బి. శ్రీరామమూర్తి, పార్వతీపురం.
27. తడి - జె. శ్యామల, హైదరాబాద్.
28. తల్లి మనసు - ఎం.వి.వి.ఎస్. గిరమ్మ, గుండ్లపల్లి.
29. రాయల్ హవుస్ - జగన్నాయకి, నిడదవోలు.
30. వంస - కొండపల్లి కోటేశ్వరమ్మ, విజయవాడ.
31. ధర్మ కోపమే కాని - కె. గోదావరిశర్మ, కాకినాడ.
32. కొత్త శత్రువు - ఎ. వెంకట సీతారామమూర్తి, విశాఖ.
33. సదరమ్మ - డాక్టర్ యశస్వి, విశాఖ.
34. కాన్వెంట్ కల్చర్ - దువ్వూరి రాజారెడ్డి, మనుబోలు.
35. నది - తిరుమంత్రశ్రీ, భువనేశ్వర్.

* ఈ కథల ప్రచురణ, పేరు వెంట క్రమంగా జరుగుతుంది.


*For Your Legal Needs in the Tri-State Area*

**RADHIKA S. NAGUBANDI**

**ATTORNEY AT LAW**

**49 Maple Avenue, New City, NY 10956**

- REAL ESTATE
- IMMIGRATION
- MATRIMONIAL
- WILLS
- PROBATE
- PARTNERSHIPS
- INCORPORATIONS
- ESTATE PLANNING
- BUSINESS MATTERS

- *Admitted to practice law in NY, NJ, CT & MN*
- *Juris Doctor (cum laude), Hamline School of Law, MN*
- *Recipient of American Jurisprudence Awards*
- *Bachelor of Law, Andhra University, India*

APPOINTMENTS CAN BE MADE IN NEW YORK & NEW JERSEY

**(914) 634-3696 — (914) 634-4004 (evenings)**

**TFAS honors Padmabhushan, Hon. Brigadier, 1987 Raja Lakshmi Award Winner DR. B. RAMAMURTHY, THE WORLD RENOWNED NEUROSURGEON, with K.V. Rao - Jyothi Rao Award on June 11, 1988.**

During an impressive function at Food Sciences Auditorium, Cook College, Rutgers University at New Brunswick, NJ, Dr. B. Ramamurthy was felicitated and was awarded Dr. K.V.Rao-Dr. Jyothi Rao Award. The function started with a sumptuous dinner followed by a Veena Recital by Ms. Kalpakam Rao Kothamasu accompanied by Bangalore N. Satish on Mridangam, a Carnatic Vocal recital by Ms. Simantini Kauta accompanied by Ms. Gomathi Sundaram on Violin and Satish on Mridangam and a dance item by Ms. Usha Raghunath. Dr. M.D.N. Rao, Chairperson Trustee for cultural affairs conducted the program. Dr. Ramakrishna Jonnada, past President welcomed the chief guest and the audience with the remarks that one of the important objectives of TFAS is to provide an institutional framework to be used as a bridge between India and US. These ceremonies presented a means to establish relationship with exceptional individuals in various fields and a link with the culture of India. Mr. Ramakrishna Chalikonda, the present President of TFAS said that the Raja Lakshmi awards started in 1979 with the aim to recognize achievers in various fields. Dr. K.V.Rao-Dr. Jyothi Rao Award complements the effort with the cash award. Dr. K.V. Rao said that the awardees are decided by a committee of eight people and the cash is provided from a Trust established by Sri P.V. Ramanaiah Raja and family in Madras. The award is increasing every year and several people are coming forward to join the team. Speaking in Telugu, Dr. M.D.N. Rao said "ఈ దేశంలో వైద్యుడు అప్పిచ్చి (credit cards) వైద్యం చేయడమే కాకుండా, రోగాలను నివారించి, ఆరోగ్యమనే పరిమళాన్ని అప్పిచ్చి మానవాళికి సుఖ సంతోషములను చేకూర్చేవాడు వైద్యుడన్నారు. Dr. B.Ramamurthy has conducted more than 20,000 brain operations in 20 years which is not an easy task. He said that it is our fortune to have honored him. Dr. Rajagopal, Head of Dept of Anaesthesiology, Madras and classmate of Dr. Ramamurthy said that he is the father of Neurosurgery in India. He also trained a number of neurosurgeons through his Advanced Center for Neurosurgery. Dr. Rajagopal presented Dr. Ramamurthy with the $1500 cash award. Replying to the felicitations, the awardee said that he was to have received the award with best music, best food and best ladies which appeared as though all thetalent has migrated to the United States. India has deeprooted tradtions for the last 6000 years and even with difficulties the country is progressing very well. The unbroken heritage, culture, art, philosophy, science together with hospitality, tolerance, morality and generosity makes India, a respected nation in the world. It is the duty of the first generation to teach to the second generation the often experimented and proven values so that they would be in a position to teach to their children about our heritage. He commended the first generation Indians for their cultural, scientific and material contributions to India and donated the cash he received to his department at VHS Hospital, Madras. The program ended with a vote of thanks by Mr. Mahesh Saladi and a rendition of Janaganama. (KR)


**We bring you 78 years of service. Dedication and Experience...**
**...We bring you our image —**

We bring you the experience and growth of 78 years of Banking Services.

The image that is solid, sincere and diversified with worldwide network of 60 Overseas branches/offices located over 14 countires spread out all over the continents. We have a wide network of about 1900 branches all over India.

The bank has thus over the years acquired an excellent national standing and an International status. We believe our success and image speaks for itself.

Please call for further information:

**Bank of Baroda**
(A Govt. of India Undertaking)

One Park Ave., New York, New York 10016
Phone: (212)578-4550

**Services:**
1. Deposits at Competitive Rates
2. Financing of International Trade
3. Foreign Exchange
4. Remittances to India and Other Countries.

Member FDIC

తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) 1988 ఉగాది మినీ కథల పోటీలో
రు. 300 లు గెలుపొందిన కథ

3

# ఆత్మవిశ్వాసి



— ఎ. సువర్ణ

హెడ్ క్లార్క్ రామభద్రుడుకి, హెడ్‌మాస్టరు చలమయ్యగారికి వందనం గాడికి ఎట్లా తెలియజెప్పాలో తెలియక ఒకరి మొహాలొకరు చూసుకుంటున్నారు.

"ఇదిగో చూడు వందనం.."

హెడ్ క్లార్కుని చెప్పనివ్వకుండా... "దొరగారూ నేను కన్న నా బుడ్డడికి ఎవరో డబ్బు కట్టి ఎందుకండీ చదివిస్తారు...?" అంటూ అడిగాడు వందనం.

వాళ్లిద్దరు 'వీడు నిజంగా తెలీకే అంటున్నాడా! గవర్నమెంటు వాళ్లు వెనకపడిన జాతి వాళ్ళకి ఇచ్చే రాయితీలు గురించి వీడికి తెలీదా...'అనే మనస్సులోని వాళ్ళ అనుమానం వాళ్ళ కళ్లలో కనిపిస్తోంది.

ఇద్దరూ ఒకేసారి వందనంగాడిని చూస్తున్నారు. వాళ్లకి వాడి కళ్లలో అమాయకత్వమే కనిపిస్తోంది.

"అయ్యా!వీడు వీడి తల్లి కడుపున పడగానే ఇద్దరం అనుకున్నాము... మాకు పుట్టబోయే బిడ్డని బాగా చదివించుకోవాలని... అప్పటి నుంచే నేను సంపాదించే దాంట్లోంచి కొద్ది కొద్దిగా డబ్బు వెనకేసుకొస్తున్నాను.."

"చదివించమనే మేము అంటున్నాము... అందుకు నువ్వు డబ్బేమీ ఖర్చు పెట్టక్కరలేదు..." అంటూ గవర్నమెంటు ఇస్తున్న సౌలభ్యాలను గురించి వివరించారిద్దరు మళ్ళీ ఇంకోసారి.

'ఇందులో ఏదో కిటుకు వుండే వుంటుంది. ఏ కారణం లేకుండానే ఆరు మమ్మల్ని వూరికే చదివిస్తారా... వారేదో కుట్ర పన్నుతున్నారు. ఇప్పుడు మా బుడ్డోడికి డబ్బిచ్చి చదువు చెప్పించి నా కొడుకుని ఆరు లాగేసుకుంటారేమో!' అంటూ ఏవేవో ఆలోచిస్తున్నాడు వందనం మనస్సులో.

స్కూలును చూసుకుంటూ వచ్చిన వందనంగాడి కొడుకు కిష్టిగాడు వూడిపోతున్న లాగూని పైకి లాక్కుంటూ తండ్రి వెనక్కాల నిల్చున్నాడు.

"నీ కొడుక్కి ఎన్నేళ్లురా...!" ఆ వూళ్లో పందులు తోలుకుంటూనూ, పాయిఖానాలుకడుగుతూనూ జీవనం వెళ్లదీస్తున్న వందనాన్ని అడిగారు హెడ్‌మాస్టరు గారు.

"మొన్న ఉగాది పండక్కి ఆరేళ్లు నిండినయ్యి దొరా..."

ఆయన తనని గురించే అడుగుతున్నారని తెలుసుకున్న కిష్టిగాడు తండ్రి రెండు కాళ్ల మధ్య మొహం దాచుకుంటున్నాడు.

మంచి పుష్టిగా కనిపిస్తున్న కిష్టిగాడిని ఎట్లా స్కూలులో ఎడ్మిట్ చేసుకోవాలా అని ఆలోచిస్తున్నారు హెడ్‌మాస్టరుగారు.

కాసేపు ఎవరు మాట్లాడలేదు... అక్కడ మౌనం...

అప్పుడు కొడుకు మెల్లిగా తండ్రిని "అయ్యా..." అంటూ పిలిచాడు. తండ్రి కిందికి వంగి అంత మెల్లిగానే "ఏంట్రా..?" అంటూ కొడుకు చెవిలో అడిగాడు.

"అయ్యా నన్ను బళ్ళో చేర్చుకోమంటున్నారా... అయ్యా నేను పంతులు గారు చెప్పినట్లే వింటాను ఆరు చదమన్నవి చదువుతాను..."

పక్క క్లాసులోంచి... "మూడొకట్లు మూడు... మూడు రెళ్లు ఆరు..." అంటూ కోరస్‌గా వల్లె వేస్తున్న ఎక్కాలు వినిపిస్తూంటే కిష్టిగాడికి తమ వాళ్ళతో చేరి అట్లా అనాలనే ఉత్సాహం వాడిలో పెల్లుబుకుతోంటే తండ్రిని అడుగుతున్నాడు.

"చేర్చుకుంటారురా! వుస్ గట్టిగా అనమాక... చేర్చుకుంటారురా. మా నాన్నా.. దిగులు పడమాకరా" కొడుకుని దగ్గరగా తీసుకున్నాడు వందనం.

"ఈ స్కూలు నుంచెదని తన బుడ్డోడిని ఈ ఇస్కూలులో చేర్చాలని తనొస్తే తాసీల్దారు అయ్యగారి దగ్గరకెళ్ళి తమ జాతి పేరు రాసుకురమ్మంటారేమిటి దొరలు...' వందనంగాడికి ఎంత ఆలోచించినా తమ జాతిని ఆయనెందుకు రాసెయ్యాలో తెలియడం లేదు... 'మా లాంటి ఆరికి చదువు రాదని ఆరి భయమేమో..!' అంటూ వాడి మనస్సులో ఎన్నో సందేహాలు...

మట్టి నాగలి, ఆకాశం, వానలనే తెలిసిన వాడికి దేశంలోని సంగతులు తెలియనట్లే వుంది.

"దొరా! అయితే నాకు తెలీక అడుగుతున్నాను... మిగిలిన అందరు పిల్లలు మాలానే తసీల్దారు బాబుకాడ నుంచి ఆరి జాతి పేరు రాయించుకుని రావాలా అండీ...?"

"అక్కరలేదురా! మీ లాంటి తక్కువ కులపోళ్ళు మాత్రం తాసీల్దారు దగ్గర నుంచి కాగితం రాయించుకొస్తే మేము దాన్ని ప్రభుత్వానికి పంపిస్తాము. మీ పిల్లల చదువుకయ్యే ఖర్చంతా వారే భరిస్తారు..."

పండితుడైన హెడ్‌మాష్టరుగారికి ఎక్కువగా పండితులతోనే పరిచయం. అట్లాంటి పండితునికి ఈ పామరునికి తెలియజెప్పడం కష్టంగానే వుంది.. చందనంగాడు అడిగే ప్రశ్నలకు జవాబు చెప్పలేక పోతున్నారు హెడ్‌మాష్టరుగారు. పామరుడడిగిన గుప్పెడు ఇసుక ఎంతో చెప్పలేకపోయిన లెక్కల పండితునిలా వుంది హెడ్‌మాష్టరుగారి పరిస్థితి.

"అయితే గొప్పజాతోళ్లందరు తాసీల్దారుబాబు దగ్గర నుంచి కాగితం పట్టాక్కరలేదా అండీ సామీ..."

"అక్కర్లేదు గాని డబ్బు మాత్రం కట్టాలిరా వాళ్ళందరూ..."

"దొరా తమర్ని ఇట్టా అడుగుతున్నానని కోపగించుకోకండి. తమరికి నేను మాదిగాడినని చెప్పబట్టే కదా తెలిసింది... నేను ఏ గొప్ప కులపోణ్ణోనని చెబితే..."

"నా కే సమస్య వుండేది కాదురా... ఏం మాట్లాడకుండా నీ చేత డబ్బు కట్టించుకుని నీ కొడుకుని బళ్ళో చేర్చుకునుండేవాడిని.. మాకేం నష్టం లేదు. నష్టపోయేది మీర్నే అప్పుడు..."

అందుకు చందనం మేధావుల్ని మించిన పెద్ద ఉపన్యాసం ఇచ్చాడు.

"దొరా, నా కన్న బిడ్డకి నేను కష్టపడిన డబ్బులోంచి చదువు చెప్పిస్తూంటే వచ్చే సంతోషం ఎవరో జాలి తలిచి మా మీద బిచ్చం వేస్తున్నట్లుగా చదువు చెప్పిస్తూంటే వుంటుందా సామీ... నా కొడుకు స్కూలు కెడుతూ పలక కొనియ్యి అయ్యా... పుస్తకం కొని ఇయ్యి అయ్యా... బొక్కులు కొని ఇయ్యి... అట్లా ఎన్నో... బడికి తీసుకెళ్లేందుకు బట్టలు కొనియ్యి... అంటూ నా కొడుకు అడిగితే నేను వాడిని బజారుకి తీసికెళ్లి రెండు మూడు కొట్లలో చూపి బేరం ఆడి కొనియ్యాలని నాకెంతో ఆశగా వుంది దొరా. బడికి జీతం కట్టాలని ఆడు అడిగితే నేను రాత్రింబగళ్ళు కష్టపడి పని చేసి ఆడి బడి జీతం కట్టాలని నాకుంది దొరా... ఎవరో డబ్బుతో నా కొడుకు చదివి డిగ్రీ తీసుకోవడం నాకిష్టం లేదు బాబూ... నా ఒంట్లో బాగా శక్తి వుంది... నా కొడుకు చదువు కోసరం నన్ను కష్టపడనివ్వండి దొరా... మీరు కట్టమన్న డబ్బులు ఇప్పుడే కట్టేస్తాను దొరా.. మీకే జాతి అని రాయాలని వుంటే ఆ జాతని రాసెయ్యండి దొరా..." చంధనంగాడి మాటలకి ఇద్దరికీ ఆశ్చర్యంతో నోటి మాట రావడం లేదు.

కన్న పిల్లకి తిండి గుడ్డ ఇయ్యకుండా గాలికి ధూళికి వదిలేసి వాళ్ళ సంపాదించిన డబ్బుతో పీకల మొయ్యి తాగి తందనాలాడేవాళ్ళనే చూసిన వాళ్లకి చందనంగాడో ప్రశ్నగా కనిపిస్తున్నాడు.

"ఈ ఆత్మవిశ్వాసిని గిన్నీస్ బుక్‌లోకి ఎక్కించాల్సిందే...!"

ఛండాలుని వల్ల ఆత్మ దర్శనం చేసుకున్న శంకరాచార్యులు గుర్తుకొచ్చారు హెడ్‌మాష్టరుగారికి.

పొద్దున జరిగిన ఆ సంఘటన గుర్తు చేసుకుంటూ నడుస్తున్నాడు హెడ్‌మాష్టరుగారు. పంట పొలాల గట్లంట నడుస్తున్న ఆయనకి "అయ్యా... హెడ్ మాష్టరుగారూ.." అన్న పిలుపు వినబడి వెనక్కి తిరిగిన ఆయనకి ఆ వూళ్ళో మోతుబర్లలో ఒకరైన చౌదరిగారు తనకేసి చెయ్యి వూపుతూ వస్తూండడం కనిపించింది.

ఇద్దరు కలిసి తాళ్ల వరకు నడుచుకుంటూ వచ్చి తాళ్ల మధ్య కూర్చున్నారిద్దరు. దేశంలోని ఎన్నో విషయాల గురించి మాట్లాడుకున్నారిద్దరు.

"హెడ్ మాష్టరుగారూ, మీరేం అనుకోనంటే..."

"ఏం అనుకోను చెప్పండి..."

"తెనాల్లో మా వాళ్ళు వైన్ షాపు కొత్తగా తెరిచారు. గోవా నుంచి మంచి కొత్తరకం సరుకు తెప్పించారు. మీకు తీర్థం పుచ్చుకునే అలవాటు..."

చౌదరి గారు అంటున్న మాటలకి ఆశ్చర్యపోతున్నారు హెడ్‌మాష్టరు.

"నాతో ఎందుకా విషయం చెబుతున్నారు"

"అబ్బే ఏం లేదు... తమరికి రెండు బాటిల్సు ఇద్దామనే..." నసిగారు చౌదరిగారు.

"అబ్బే నాకట్లాంటి అలవాట్లు లేవండీ.. ఏమిటి ఇట్లా కొత్తగా అడుగుతున్నారు..." చెలమయ్యగారికి తెలిసిపోయింది చౌదరికి తనతో ఏదో పని పడిందని.

హెడ్‌మాష్టరుగారు తీర్థం పుచ్చుకోననేసరికి కాస్త నిరాశపడ్డాడు చౌదరి. దాన్ని బయటికి కన్పడనీయలేదాయన.

కాసేపు మళ్లీ ఏవో మాటలు మాట్లాడిన తరువాత చౌదరి చల్లకొచ్చి ఎంతసేపని ముంత దాచడం అని అనుకొని చల్లగా అసలు విషయం బయట పెట్టారు హెడ్ మాష్టరుగారు "ఏమిటి అసలు విషయం" అంటూ అడగగానే-

"ఆ! అంత పెద్ద విషయం ఏం కాదు లెండి. మా మనమలు, మేనల్లుడు మీ బళ్ళోనే చదువుతున్నారు. వాళ్ళని చేర్పించేప్పుడు తెలీక మా అసలు జాతి రాసేశాము. ఆ తరువాత కాలేజీలలో సీట్లకి, ఉద్యోగాలకి నానా తంటాలు పడాల్సివస్తుంది మా కులం వాళ్ళు.. నేను మొన్న తాసీల్దారుగారితో మాట్లాడాను... మేము వెదురు బుట్టలు అల్లే జాతి అని రాసి ఇస్తానన్నారు. అది మీతో మాట్లాడి ఒప్పించమన్నారు. రేపు పొద్దున తీసుకొస్తాను..." అంటున్న చౌదరి మాటలకి అవాక్కైపోయారు హెడ్‌మాష్టరు గారు.

"గవర్నమెంటు ఆ చదువురాని వాళ్లకి అన్ని సౌకర్యాలు చేసి ఇస్తోంది... మనకేం లేవు. అందుకనే అనవసరంగా డబ్బు ఎందుకు ఖర్చు పెట్టాలి సార్..."

తక్కువ జాతి వాడైన చందనంగాడు ఆకాశం అంత ఎత్తు ఎదిగినట్టుగాను, చౌదరి వామనుడిగా హెడ్ మాష్టరుగారి కళ్లకి కనిపిస్తుంటే చౌదరిగారికి ఏం చెప్పాలో తెలియక చెప్పకుండానే లేచి చెప్పులేసుకుని, ఉత్తరీయం దులిపి భుజాన వేసుకుని వెడుతున్న హెడ్ మాష్టరుగారినే చూస్తున్నాడు చౌదరి.

Please BE TFAS FAMILY AND ENJOY TELUGU JYOTHI


# You have a friend



SERVICES OFFERED

INTERNATIONAL BANKING
DEPOSIT ACCOUNTS
LETTERS OF CREDIT
COLLECTIONS
FOREIGN EXCHANGE

CHECKING ACCOUNTS
– Regular
– Business
– Money Market Account

INVESTMENT ACCOUNTS
– Money Market Certificates
– Certificate of Deposit

LOANS
Lines of Credit for
– Individuals
– Business

OTHER SERVICES
– Remittances/fund transfers by drafts, mail transfers and wire transfers

## FOR YOUR EVERY BANKING NEED

## STATE BANK OF INDIA

NEW YORK BRANCH
460 PARK AVENUE
NEW YORK, NY 10022
PHONE: (212) 371-5600

FLUSHING BRANCH
42-08 MAIN STREET
FLUSHING, NY 11355
PHONE: (212) 445-3900

MEMBER F.D.I.C.

* OUR SPECIALITY – BANKING BY MAIL *

INVESTMENT MANAGEMENT

STOCKS, BONDS & OPTIONS

**DISCOUNT BROKER**



*Gives*

**FULL-SERVICE**

1. Investment Information
2. Savings on Commissions
3. Retirement Accounts: IRAs & KEOGHs

**Vaikunta Murty Gulivindala**

**WILLIAM M. CADDEN & CO.**

100 WALL STREET, 21st Floor, New York, New York 10005

**800-221-2889 MURTY 212-747-5018**

MEMBER, NASD / SIPC



**WITH BEST COMPLIMENTS FROM**

*DR.PRASAD R.GUDAVALLI*

*AND*

GOOD CARE NURSING

AGENCY

SUITE 1412,1 Hanson Pl
BROOKLYN,N.Y.11243

(718) 622-4300



LAKSHMI PALACE

HOUSE OF QUALITY PRODUCTS
103 ROUTE 46 WEST, FAIRFIELD, NJ 07006
NEAR THE PARKING LOT OF DISCOUNT LIQUOR

★ SAREES
★ GROCERIES
★ COSTUME JEWELREY & SEMI-PRECIOUS STONES
★ 110 / 220 VOLTS SMALL APPLIANCES

VIDEO MOVIE RENTAL IN HINDI, TELUGU, TAMIL,MALAYALAM, KANNADA, PUNJABI, GUJRATI & BENGALI

VIDEO RENTAL OF MOVIES BY MAIL

24 kt GOLD BARS, BANGLES, COINS & CHAINS

STORE HOURS: WEEKDAYS 5 - 8 P.M., SAT. 12 - 6 P.M.
SUN. 12 - 5 P.M

(201) 227-3564



CORALS, PEARLS , JADE , CRYSTALS
TURQUOISE AND COSTUME JEWELRY
AT DISCOUNT PRICES

NEETHA CORALS
IMPORTER

CALL : NEETA ACHARYA
TEL 718-779-2947
34-36 , 70 TH STREET
JACKSON HEIGHTS,NY 11372
* 4 BLOCKS FROM SAM & RAJ *
* 2 MILES FROM HINDU TEMPLE VIA NORTHERN BLVD *
* OPEN 7 DAYS BY APPOINTMENT
* MAIL ORDERS WELCOMED

YOUTH FORUM

K.V.RAO

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

In this forum, every month Telugu Jyothi publishes 20 interesting questions, some easy, some difficult and some informative.
This month the topic is about our motherland, Andhra Pradesh in India.

1. Andhra Pradesh stands 5th in area as far as size of states of India are concerned. Which 4 states are bigger than Andhra pradesh ?
2. What are the state languages of Andhra Pradesh ?
3. How many rivers are there in Andhra Pradesh and how much of it is used ?
4. Which is the most highly used river in Andhra Pradesh?
5. What does Andhra Pradesh produce agriculturally ?
6. The concept of a tricolor flag as Indian National flag was started in Andhra Pradesh. When and where did this take place ?
7. Which is the longest national highway within Andhra Pradesh ? Is this the country's longest highway ?
8. Andhra Pradesh virtually monopolises what agricultural product in India?
9. Which parts of Andhra Pradesh are effected by floods ? and why ?
10. What minerals are found in Andhra Pradesh ?
11. How many universities are there in Andhra Pradesh ?
12. How many cine theares are there in Andhra Pradesh ?
13. Andhra Pradesh is a leader in the production of .....?
14. Does Andhra Pradesh have any international airport ?
15. Which cities/towns in Andhra Pradesh have both broad gauge and meter gauge railways ?
16. Which is the hottest place in Andhra Pradesh ?
17. How many museums and observatories are there in Andhra Pradesh and where?
18. Andhra Pradesh has a rocket launching station. Where is it ?
19. Amongst all the 22 districts of Andhra Pradesh, which is known as the diamond district ?
20. Which is taller : Charminar or Taj Mahal ?

Answers on page no...33

We are an international bank with a large network of Branches in India and 26 overseas offices in key financial centres in 11 countries including at Manhattan, New York and San Francisco, California, in U.S.A. We offer a range of comprehensive banking facilities including:

*With the best compliments of*

**Bank of India**

(A Government of India Undertaking)

**It is the quality of service that makes the difference.**

- **Checking and Savings Accounts (at New York Branch)**
- **Certificates of Deposit including Euro dollar deposits**
- **Remittance Facilities**
- **Support and assistance for promotion of trade, investment, joint venture industries etc., in India and abroad.**

**NEW YORK BRANCH**
Member: FDIC
277 Park Avenue
New York, N.Y. 10172
Telephone: (212) 753-6100

**SAN FRANCISCO AGENCY**
417 Montgomery Street
Suite #1000
San Francisco, California 94104
Telephone: (415) 926-6326

## గళ్ళనుడికట్టు -7 (ఆధారాలు) శ్రీమతి బంగారు సరోజిని

ROSLYN, NEWYORK

**అడ్డము**

1. నది పేరు
4. దీపాల పండుగ
7. ద్రవ్యము
8. తడి
9. తపన లోమధ్య లేదు
12. ఇరువురు, రెండు
14. వైకుంఠపురవాసుడు
17. నాగలి
18. ముగ్గురు.
19. పట్టువదలని జంతువు
20. సంతోషము
22. వెల
23. వస్త్రములు
25 క్రూరమృగము
27. పడవ
28 రచనావ్యాసంగుడు

**నిలువు**

1. గిరిధారి ఎత్తిన కొండ
2. పరులకు యిచ్చేది
3. తిరుగబడి, రూపాంతరమొందిన మధుర పదార్థము
5. పాతరలో శిఖరిది లేదు
6. తామర, నీటిలో పుట్టినది.
10. రాత్రింబగళ్ళు
11. శ్రీరాముపుత్రుడు, తల్లక్రిందులైనాడు
13. శుభ సమయము
15. శరీరము
16. ప్రథమా విభక్త్యంతములు
21. బుగ్గలు (ఏకవచనము)
24. ఇది విసురుతే బోలెడు చేపలు
25. శిల్పులపనిముట్టు, తల్లక్రిందులైంది

గళ్ళనుడికట్టు - 7



(జవాబులు 30వ పేజీలో)

కనకారావు తన లేడీ సెక్రటరీ మిస్ లిల్లీని ఒడిలో కూర్చోపెట్టుకుని ముద్దుగా లాలిస్తూ లెటరు డిక్టేటు చేస్తున్నాడు. ఇంతలో తలుపు తోసుకుని కనకారావు భార్య లోపలి కొచ్చింది.

వెంటనే కనకారావు ఆమెను చూడనట్టు పోజుపెట్టి "కంపెనీ డైరెక్టరుగారికి! నమస్కారం. మీకు ఎన్నోసార్లు మాకు కుర్చీలు సప్లై చేయమని రాశాము. కానీ ఇంతవరకూ లేదు. మేము ఎంతకాలం ఒకే కుర్చీలో ఇద్దరం కూర్చొని పని చేయాలో అర్థం కావడంలేదు. కాబట్టి వెంటనే తమరు కుర్చీలు చేయించి పంపాల్సింది" అని లెటరు డిక్టేటు చేశాడు.

"మీ రాజకీయ జీవితాన్నిగురించి అతను అబద్ధాలు చెపుతాడనేగా మీ భయం?"

"కాదు- నిజం చెప్తాడని."

అగ్ని ప్రమాదం సంభవించిన ఇంటిని ఓ ఇన్సూరెన్సు వ్యక్తి ఇన్వెస్టిగేట్ చేసి ఇంటి యజమానితో ఇలా అన్నాడు:

"ఈ అగ్ని ప్రమాదం ఎలా జరిగిందో తెలుస్తోంది."

"ఎలా జరిగింది?" ఆత్రంగా అడిగాడు ఇంటి యజమాని.

"నిస్సందేహంగా పాతికవేల ఇన్సూరెన్సు పాలసీని [illegible] ఇంటి కేసి రుద్దడంవల్లనే అగ్ని ప్రమాదం సంభవించింది."

ఒక ఇన్సూరెన్సు కంపెనీలో లేడీ రిసెప్షనిస్టు ఎప్పుడూ నిద్ర పోతూనే వుండేది. మేనేజర్ ప్రొప్రయిటర్ వద్దకెళ్ళి ఆ అమ్మాయి గురించి ఫిర్యాదు చేసి, ఆమెను తీసెయ్యాలన్నాడు. ప్రొప్రయిటర్ "వద్దు వద్దు!" అని చెప్పి, ఆమె టేబుల్ ముందు యిలా ఒక బోర్డు రాయించి పెట్టాడు.

"మా కంపెనీలో ఆస్తి ఇన్సూర్ చేసుకున్న తర్వాత మీరు కూడా ఈ విధంగా నిశ్చింతగా నిద్రపోవచ్చు."


# OUR COMPLIMENTS

# TO

# B & A SECURITIES CORPORATION

**...For a job well done...**

We appreciate their acumen in Private Placement Real Estate investments and maintaining highest standards of professionalism.

**B & A Securities Corporation**
**477 E. Butterfield Road, Suite 401**
**Lombard, Illinois 60148**

**Chinna B. Boddipalli, President**

**In Illinois: 312-964-2255**
**Toll Free: 800-323-6368**

Balcor

An American Express Company

AMERICAN EXPRESS

# ఇది పరిష్కారమా? ... తెన్నేటి సుధ, హైదరాబాదు. ఉ.ప్ర

"లతా! అరవిందకు ఈ ఊరు ట్రాన్స్‌ఫర్ అయింది. నేను మనింటికి తీసుకువస్తున్నాను", బూటు లేసులు బిగిస్తూ ఇదేదో సర్వసాధారణమైన విషయంగా చెప్తున్న భర్తవంక అవాక్కై చూసింది లత.

క్షణం తర్వాత తేరుకొని రెచ్చిపోతూ అంది "ఛీ! మీరసలు మనుషులేనా- మానవత్వం లేని రాక్షసులు. దారేపోయేదాన్ని తీసుకువచ్చి ఇంట్లో ఉంచుతాననడానికి మీకు సిగ్గు లేదూ! పైగా ఆ తిరుగుబోతుది."

మదన్‌కి కోపంతో కళ్ళు ఎర్రబడినై. విసురుగా లేచి"అరవింద నేమన్నా అంటే చంపేస్తాను. అయినా నువ్వు నా పెళ్ళానివి-చెప్పుకింద తేలులా పడిఉండు వింటున్నావా?" అన్నాడు రోషంగా.

"ఇన్నాళ్ళూ వేరే ఊళ్లో మీరు చేసే నిర్వాకానికి చేసేదిలేక ఊరుకున్నాను. ఇప్పుడు దాన్ని ఇంటికే తెస్తానంటున్నారు. ఛీ! కొంచెమైనా సంస్కారం లేదు. అదంతకన్నా తెగించింది కాకపోతే పచ్చని సంసారంలో నిప్పులెలా పోస్తుంది" లత బాధగా, నిస్సహాయంగా అక్కసంతా కక్కేసింది. ఎంత ధైర్యంగా ప్రతిఘటిస్తూ మాట్లాడినా స్త్రీ సహజమైన దుఃఖం ఆమె గొంతులో గరగరలాడింది.

"అరవిందను తీసుకొచ్చి తీరతాను. ఏంచేస్తావ్?" కోపాన్ని దిగమింగుతూ నిన్ను లక్ష్యపెట్టేదెవరు అన్న ధోరణిలో నిర్లక్ష్యంగా అన్నాడు.

"అదీ, మీరు కట్టగట్టుకొని ఏ గంగలోనన్నా దూకండి- పీడా పోతుంది" కచ్చగా అంది లత.

"ఏమే, పోనీలే అని చూస్తుంటే మరీ శృతిమించుతోంది- తెలుసుగా ఏం చేస్తానో...."

"ఆ తెలుసు- నేను అబలను- మీరు పశుబలంతో పశువులా కొట్టగలరు."

"అవునే అప్పటిగ్గాని నీ ఒంటి తీట తీరదు" తనసు ఎదిరిస్తున్న భార్య మీద కోపం ప్యాంటుకు పెట్టుకున్న బెల్టు ఆమె ఒంటి మీద నాట్యం చేసి వాతలు తేలినపుడు కానీ తీరలేదు. బెల్టు మూలకి విసిరేసి ఏడుస్తున్న లతనో పురుగును చూసినట్లు చూసి గబగబ బయటికి వెళ్ళిపోయాడు మదన్.

కొట్టడం అతని దినచర్యలో ఒక భాగం. పిల్లల కోసం అన్నీ సహించి ఊరుకుంటూనే ఉంటుంది లత. కానీ మదన్ రాసక్రీడలు రోజు రోజుకి ఎక్కువవుతున్నై. మనసునెంత సరిపెట్టుకుందామనుకున్నా గుండెల్లో ఏదోమంట........

ఆఫీసు డ్యూటీమీద కేంపులకు వెళ్ళినపుడు అరవిందతో పెరిగిన పరిచయం శారీరక సంబంధం వరకు పోయింది. లతకీ విషయం చాలా ఆలస్యంగా తెలిసింది ఎవరి ద్వారానో- లత నిలదీసి ప్రశ్నించినపుడు కూడా మదన్ ఏమాత్రం చలించలేదు.

"నాకు చెప్పే శ్రమ తప్పించావు- క్యాంపులకు వెళ్ళేపుడు నాకావిడ కంపెనీ"- అన్నాడు చాలా తేలిగ్గా.

"అయితే ఈ వార్త అబద్ధం కాదన్నమాట! నిజమా!...." లత కళ్ళల్లో నీళ్ళు సుళ్ళు తిరుగుతున్నై. మనసు మొద్దుబారినట్లుగా ఉన్నై. తనను మదన్ ప్రేమగా చూసుకోక పోయినా పరాయి స్త్రీతో సంబంధం పెట్టుకుంటాడన్నది, ఆమె ఏమాత్రం ఊహించలేదు, ఆ వార్త అబద్ధం కావాలని మనసులో కోరుకుంటోంది.

అబద్ధంకాదు లతా! అక్షరాలా నిజం. అరవిందకు, నాకు సంబంధం ఉన్నమాట సత్యం" నిర్భయంగా సూటిగా మదన్ చెప్తున్న మాటలకు గుండెలు పగిలేలా ఏడ్చింది లత.

"నేను మీకు ఏమి లోటు చేశాను? ఎందుకు నన్ను వంచించారు" అతని చేతులు పట్టుకుంటూ అంది.

మదన్ విసుక్కుంటూ "ఎవరో చచ్చినట్లు ఎందుకేడుస్తావ్? నిన్ను వదిలివెయ్యడం లేదు కదా జస్ట్ వెరైటీ అంతే. ఆవిడని పెళ్ళి చేసుకుంటాను. కానీ ఇప్పుడు కాదులే. నువ్వు కాస్త కుదుటబడి ఎడ్జెస్ట్ అయ్యాక" అంటూ చావు కబురు చల్లగా చెప్పాడు.

అప్పట్నించీ లతకి మనశ్శాంతి కరువైంది. అన్యమనస్కంగా రోజులు గడపటం తప్ప పరిష్కారమేమిటో అంతు బట్టడం లేదు. మదన్‌కీ' లతకి మానసిక దూరం ఎక్కువవుతోంది. లతకు అతని స్పర్శ సహించరానిదిగా అతని నీడకూడ దుర్భరంగా అనిపిస్తోంది.

"ఆవిడ ఈ ఊళ్ళో లేదుకదా అని సరిపెట్టుకుందామా-లేకపోతే తమ మధ్య బంధం రోజురోజుకు సడలుతోంది?" అనుకునే తరుణంలో మదన్ పిడుగు పాటులా చెప్పాడు. 'అరవిందకీ ఊరు ట్రాన్స్‌ఫర్ అయింది' అని. ఏదో ఒక రోజు ఆవిడ పెళ్ళి చేసుకుని వచ్చి ఇంట్లో ఉంచుతాడేమోనని భయపడ్తూనే ఉంది లత. మానసికంగా ఇంత నరకం అనుభవించే బదులు "చచ్చిపోతే బాగుంటుందేమో—" అని చాలా సార్లు ఆలోచన వచ్చినా ఈ లోకంలోకి తెచ్చిన తనపిల్లలు ఏమైపోతారో—అన్న ఆలోచన కూడ వెనువెంట వచ్చి దుఃఖాన్ని బాధను అణగద్రొక్కి కాలం కడుపుతోంది.

భర్త మారడన్న విషయం బాగా తెలుస్తూనే ఉంది.అయినా అతనితో ఒక గూటిలో 'కాలం గడపడం చాలా జుగుప్సాగా ఉంది. తనను స్పర్శించిన అతని శరీరం పరాకర్నికూడా....'అబ్బ! ఈ బాధ ఏ ఆడదానికీ వద్దు' రోజురోజుకీ మానసికంగా నలిగిపోతోంది లత.

మదన్‌ని ఏమి పలకరించినా 'నా యిష్టం' అంటాడు. కోపంగా రెండు మాటలంటే నాలుగంటిస్తాడు. ఆమెకంతా అయోమయంగా ఉంది. 'ఏం చెయ్యాలి?' అన్న ప్రశ్న గానీ సమాధానం దొరకడం లేదు.

X X X

పిల్లలకు టిఫిన్ పెడ్తుంటే వచ్చాడు మదన్. చూసిచూడనట్టూరుకుంది లత.

"లతా! అరవింద వచ్చింది - తనకూ్కడా టిఫిన్ పెట్టు" అన్నాడు.

"ఏమిటీ?" అంది తీవ్రంగా.

"అరవింద వచ్చింది...." అన్నాడు మళ్ళీ.

"అదేమన్నా దేవతా-టిఫిన్ పెట్టడానికిది హోటల్ కాదు- సత్రం అంతకన్నా కాదు." బిగ్గరగా అరచింది లత.

"ఇంటికెవరన్నా వస్తే మర్యాదచెయ్యకరాదు దుక్ళ పోతుంది....'రోషంగా అన్నాడు మదన్.

"అడ్డమైన వాళ్ళకీ మర్యాద చెయ్యవలసిన అవసరంనాకులేదు అది నా ఎదురుగా వస్తే టిఫిన్ కాదు గరిట కాలేసి వాత పెడ్తాను....", అపర కాళికలా అరిచింది లత.

"ఏమిటే వాగుతున్నావ్-రక్తం కళ్ళచూస్తాను జాగ్రత్త.... మర్యాదగా టిఫిన్ పెట్టు.... పట్టుదలగా అన్నాడు మదన్.

"నేను పెట్టను- అసలు అదీ, మీరు నాకళ్ళముందునుంచి బయటికి పొండి...." అంటూ విసురుగా ముందుగదిలోకి వచ్చి "ఏమే నా సంసారంలో ఏనాడో చిచ్చు పెట్టావ్- అదిచాలక ఇంకా ఇంటికొచ్చావా నీకు సిగ్గు లేదా- తోటి ఆడదాని సంసారం పాడు చెయ్యడానికి నీకు మనసెట్లా ఒప్పింది" అంది అక్కడ కులాసాగా నవ్వుతూ కూర్చున్న అరవిందను చూసి.

"నేను మదన్‌తో వచ్చాను. అది నా ఇష్టం" అంది నిర్లక్ష్యంగా అరవింద.

"నువ్వు ఇక్కడింకొక్క క్షణం ఉంటే నువ్వన్నా చస్తావ్- లేదా నేనన్నా చస్తాను"—అన్నంత వేగంగాను వెళ్ళి లోపల్నుంచి కిరోసిన్ డబ్బా, అగ్గిపెట్టె తీసుకు వచ్చింది.

అరవింద మొహం నల్లగా మాడిపోయింది. పరిస్థితి అదుపు తప్పుతోందని గ్రహించిన మదన్ అరవిందచెయి అందుకుని పద హోటల్‌కి వెళ్దాం" అన్నాడు ఇద్దరూ బయటికి వెళ్ళిపోయారు.

పిల్లలిద్దరు జరుగుతున్న పట్టాన్ని కొంత అర్థమయీ, కొంత అర్థంకాక తెల్లబోయి

అమాయకంగా అడుగుతున్న సరిత ప్రశ్నకు దుఃఖోద్వేగంలో ఉన్న లత,

"నీకెందుకు అవతలకిపో" అని ఒక్కసారి కసిరి పంపించింది.

ఇంత హీనమైన బ్రతుకు బతుకుతున్నందుకు సిగ్గుగా ఉంది లతకు. ఆడవాళ్ళు ప్రగతి సాధించారని గొంతు చించుకునే వాళ్ళగొంతు పిసకాలనిపించింది. తనకిష్టంలేని ఈ కాపురం ఈ విధంగా ఎన్నాళ్ళు సాగించాలి? అసలెందుకు సాగించాలో అర్థం కావడంలేదు. ఇద్దరూ హాయిగా బ్రతుకుతున్న సంసారంలోకి మూడవ వాళ్ళు ప్రవేశిస్తే తుఫాను తప్పదు, అసలీ తుఫాను శాంతిస్తుందా?

సినిమాల్లో అయితే పరిష్కారం చాలా సులువుగా ఊహించవచ్చు. ఒక్క హీరో, ఇద్దరు హీరోయిన్లు వుంటే ఒక హీరోయిన్ చచ్చిపోయి ఆ సమస్య పరిష్కారమవుతుంది. అయితే ఆ లెక్కన ఇప్పుడు చావాల్సింది తనా? అరవిందా? అసలు తనెందుకు చావాలి? ఎంత రాత్రి గడిచిందో– ఆ రాత్రి ఆలోచనలదారం కొనసాగుతూనే ఉంది.

ఎంత సేపటినుండి తలుపు కొడుతున్నాడో మదన్. ఉలిక్కిపడి తలుపు తీసింది. "ఏమైందే నీకు– తలుపు కొడ్తుంటే తీయాలన్న జ్ఞానం లేదు" గొడ్డులా నిద్రపోతున్నావా? అతను సరళంగా మాట్లాడటం మరచిపోయి చాలా కాలమయింది.

లతకు అతనితో మాట్లాడాలని లేదు. మౌనంగా వెళ్ళి పడుకుంది. ఆ నిర్లక్ష్యానికి లత చూసిన చూపుకి అతనిలో క్రోధం రెచ్చిపోతూంది. ఆమె చెయ్యిపట్టి ఒక్క గుంజు గుంజాడు. "నీకెంత పొగరే_ సాయంత్రం ఆవిడనట్లా అవమానించావ్"- అసలు మొగుడంటే నీకేమన్నా లక్ష్యం వుందా? అతడు గుంజిన గుంజుకి విసురుగా వెళ్ళి మీద పడింది. లత చివ్వున లేచి "ఛీ! మీ స్పర్శకూడా నాకిష్టంలేదు– నన్ను ముట్టుకోకండి_" చీదరంగా దూరంగా జరుగుతూ అన్నది.

మదన్ వదనం వివర్ణమైంది. "నీకు ఒళ్ళు పొగరెక్కిందే_ దానికి మందు ఒక్కటే–చితక తన్నడం" ఓపికున్నంత వరకూ కొట్టి అలసిపోయి పడుకున్నాడు మదన్.

ఒళ్ళంతా పచ్చి పుండులా అయి ఏడుస్తూ కూలబడి పోయింది లత.

X X X

ఇక అరవిందను ఇంటికి తీసుకొచ్చే ధైర్యం చెయ్యడనుకుంది లత. కానీ ఆమె ఊహను అబద్ధం చేస్తూ ఆ మరునాడే అరవిందతో గుమ్మంలో ప్రత్యక్ష మయ్యాడు మదన్. లత ముందు ఓడిపోవటం అతనికిష్టలేదు. ఆడది, అందులో భార్య మొగుడేమన్నా పడి ఉండాలి అనే సిద్ధాంతం మదన్‌ది. అరవింద ముందు ఈసారి లతని అవమానించాలన్న కసితో వచ్చాడు మదన్.

గుమ్మానికడ్డంగా నిలబడ్డ లతను లోపలికి నెట్టేసి. "అరవింద. ఇక్కడే ఉంటుంది. నువ్వు లోపలికి వెళ్ళి అంట్లు తోముకో" అన్నాడు "అరవిందా! లోపలికి రా ఇది మన ఇల్లు. నీకేం భయంలేదని చెప్పాగా" అంటూ ఆమెను లోపలికి పిల్చాడు.

లత ఒంట్లో రక్తమంతా సలసల మరుగుతున్నట్లుంది. ఆవేశంతో, కోపంతో వణికిపోతూ "రాక్షసీ! నీకు నాఇంట్లో అడుగుపెట్టే అర్హతుందా–ముందు బయటికి పో....అరవింద మీదకు పోతూ అంది. అరవిందకు లత అవతారంచూసి నోట మాట రాలేదు. భయంలో కాళ్ళు వణికినై. చివుక్కున వెనక్కు తిరిగి గేటువైపు పరుగులీసింది. ఆవిడ తన భర్తవెంట ఏమిచూసి పడిందో అర్థం కాలేదు.

ఒక్క నిమిషంలో లత వాలకంచూసి, పారిపోతున్న అరవిందను చూసి స్తబ్ధుడైపోయాడు మదన్. అతనికి చాలా ఉక్రోషంగాఉంది. అరవిందముందు ఇట్లా అపదంతో మనసు మండిపోతోంది. అయినా ఆమెను ఆపలేక వెనక్కొచ్చి పడక్కుర్చీలో వాలిపోయాడు మదన్.

గాలికి రెప రెపలాడుతున్న కాగితాన్ని ఏదో కాగితమనుకోబోయి ఎందుకో తీసి చూసింది "నేను ఆత్మహత్య చేసుకుంటున్నాను", దీనికి నా భార్య లత బాధ్యురాలు"–అన్న వాక్యాలు చదివి ఆమెకు కాళ్ళూ, చేతులు చల్లబడ్డట్లనిపించింది.

ఎట్లా సాధించాలో తెలియక ఈ మార్గం అనుసరించాడన్నమాట ఏమైనా తన బాధ్యత ఏమి తప్పుతుంది. తన ఖర్మను తిట్టుకుంటూ స్లీపింగ్ టాబ్లెట్స్ తిన్న మదన్‌ను ఆసుపత్రికి తీసుకు వెళ్ళింది. వెనకా ముందూ కూడా అందరూ తలా ఒక రకంగా వ్యాఖ్యానిస్తున్నారు. అదృష్టవశాత్తు అనుకోవాలో దురదృష్టవశాత్తు అనుకోవాలో గానీ డాక్టర్ల శ్రమఫలించి కోలుకున్నాడు మదన్. కానిలత నిర్లిప్తంగా ఈ సంఘటనకు అతీతంగా ఉండిపోయింది. అతను బతికినందుకు సంతోషపడనూ లేదు_బాధపడనూ లేదు.


# INDIA BAZAAR

FOR FINEST INDIAN GROCERIES & LATEST TELUGU VIDEO MOVIES

VISIT US AT

## INDIA BAZAAR

42-65 Main St., Flushing, N.Y. 11355
(718) 358-5252
OPEN 7 days 10:00 AM to 7:30 PM

NEW JERSEY
170 South Main St., Metuchen, N.J. 08840
(201) 549-8444
Tue-Fri 2:30 PM-7:30 PM
Sat-Sun 11:00 AM-7:30 PM (Monday closed)

204 Hudson St., Hoboken, N.J. 07030
(201) 653-8116
Mon-Fri 4:00 PM-8:30 PM
Sat-Sun 10:00 AM-7:30 PM

## GANESH GROCERIES

72-26 37th Ave., Jackson Heights, N.Y. 11372
(718) 458-7100
OPEN 10:00 AM to 7:30 PM, closed Tuesday

42-75 Main Street, Flushing, N.Y. 11355
(718) 961-9311
OPEN 10:00 AM to 7:30 PM, closed Monday

***COME TO OUR STORES WHERE QUALITY COUNTS MORE AND COSTS LESS***

**Mail orders shipped everyday by UPS/cod**

# GANESH GROCERIES

మదన్‌లో కాస్త మార్పు వస్తుందేమో అని ఆశించిన లత కోరిక తీరక పోగా ఆమెకు క్షోభ మరింత అధికమైంది. అతని సాధింపులూ, ఈ సారి నిజంగానే చేస్తానన్న బెదిరింపులు ఎక్కువయ్యై. అరవిందను ఈ ఇంటికే తేవాలన్న అతని పంతమెందుకో అర్థంకాదు లతకు. తనముందు ఆవిడతో శృంగారం వెలగబెట్టి తన్ను మరింత బాధపెట్టే శాడిస్ట్ నేచర్. ఏమన్నా అంటే, "ఈ సారి నిజంగానే చేస్తాను. నువ్వు ముండ మోస్తావు. నీకు ఒక్క మెతుకు పెరేసే వాడుకూడా ఉండడు. అడుక్కు తినాలే" అంటాడు. "ఛీ ఏం మొగుడు పెళ్ళి పెళ్ళి అని ఆరాటమే గానీ సుఖపడి చచ్చేదేముంది? చదువూ ఉద్యోగం వున్నా తన స్థితిలో కొంత మార్పు ఉండేదేమో.... అనుకుంటుంది లత. అభిమానం ఉన్న వాళ్ళెవరూ ఇంత అసహ్యమైన పరిస్థితిలోకూడా సంసారాన్ని పట్టుకుని వేళ్ళాడరు అనిపించేంది. అంటే ఇన్నాళ్ళు మనసుచంపుకుని, అభిమానానికి తిలోదకాలిచ్చి సంసారాన్ని చేస్తున్నట్లు లెక్క. ఎందుకు? ఎవరికోసం? పిల్లలకోసం–ఆ జంజాటం లేకపోతే ఏమో అప్పుడేం చేసేదో.... ఇప్పుడుకూడ ఏదీ పట్టించుకోకుండా అతనేం చేసినా చూస్తూ ఊరుకుంటే అది సాధ్యమా. తను మానవమాత్రురాలు.... ఇటువంటివన్నీ సహించగలదైతే మనుషులకు అతీతంగా ఉండడంగానీ జరగాలి, లేదా పిచ్చివాళ్ళన్నా కావాలి.... జరుగుతున్న ఈ సంఘటనలు తేలిగ్గా తీసుకుందామన్న ప్రయత్నం చేసినా మనసు కుదుటపడకపోగా అశాంతీ, అన్య మనస్కత అధిక మవుతూనే ఉన్నై.

పిల్లలెంత దిగులు పడుతున్నారో, ఇవన్నీ వాళ్ళ మనసులమీద ఎటువంటి ప్రభావం చూపెడ్తున్నాయో ఆలోచిస్తుంటే మరింత దిగులుగా ఉంది లతకు. అంతులేని ఆలోచనా ఒరవడిలోనే కాలం పరుగెడుతోంది.

ఆవేశకూడా తెల్లారింది.

మళ్ళీ రాత్రయింది.

ఆ రోజు ఎందుకో ఎనిమిది గంటలకే ఇంటికి వచ్చేశాడు మదన్.

లత చాలా ఆశ్చర్య పోయింది.

ఒకరితో ఒకరు మాట్లాడుకుని చాలా కాలమైంది. అన్నం పడ్డిస్తే మౌనంగా తినేసి వెళ్ళి పడుకున్నారు. పిల్లలు నిద్రపోయారు.

లత ఏనాడో నిద్రకు దూరమైంది.

మదన్ కూడా ఎందుకో నిద్రరానట్లు అటూ ఇటూ పొర్లుతున్నాడు.

పదకొండు దాటినతరువాత అరగంటకొట్టింది గోడగడియారం. మదన్ లేచి ప్యాంటు, షర్టు వేసుకుంటుంటే తెల్లబోయింది లత. అడగ్గూడదనుకుంటూనే అడిగింది "ఎక్కడికి?" అని.

"అరవిందా వాళ్ళ ఇంటిఓనరు పెళ్ళికాకుండా పరాయి మగాడు ఇంటికి రావడానికి వీల్లేదంటాట, అరవిందను చూడకుండా నేనుండలేను, ఇప్పుడు నాకామె కావాలి. "ఇక్కడికి తీసుకొచ్చేస్తాను ...." ఎవరో స్నేహితుణ్ణి తీసుకొస్తున్నట్లు చెప్పిన భర్తను అసహ్యంగా చూసింది లత. ఇప్పటికి ఎన్నివందలసార్లు చెప్పింది వీల్లేదని. అసలేంమనిషి ఇతడు?.

"దాన్ని తేవడానికి వీల్లెదు...." అంది తీవ్రంగా లత.

"ఈ సారి నువ్వేంచేసినా తీసుకొచ్చే తీరుతాను. అడుగు గుమ్మంవైపు వెయ్యబోయాడు. "ఆగండి"– గర్జించింది లత. తీవ్రమైన ఆమె కంఠధ్వనికి ఆగిపోయాడు మదన్. "మీరు ఇప్పుడు వెళ్ళడానికి వీల్లేదు" మొండిగా అరిచింది. "నా ఇష్టం" నిర్లక్ష్యంగా ముందుకు కదల బోయాడు. గుమ్మానికి అడ్డం నిలుచుంది లత. ఒక్కతోపు తోశాడు మదన్. వెళ్ళి టేబుమీదపడింది. టేబుల్‌కొన తగిలి నుదుటికి రక్తం చిమ్మింది. అతడు అదేంపట్టనట్లు మళ్ళీ కదలబోయాగు.

లత ఉద్రేకంతో, ఆవేశంతో లేచివచ్చి చెయ్యి అడ్డంపెట్టింది. ఆఫ్టరాల్ ఈ ఆడది నన్నాపుతుందా అన్న పిచ్చికోపంతో లత జుట్టుపట్టుకుని అందిన చోటల్లా కొట్టి గోద మీదకి ఒక్క తోపు తోశాడు.

ఆమెలో సహనం నశించింది.

మిగతా 21వ పేజీలో)


IATA

**With Best Compliments From**

"For a fare deal ........" dial

"మీ ప్రయాణ సౌకర్యాలకు, వసతులకు మమ్మల్ని సంప్రదించండి. మీ రక్షణే మా కర్తవ్యం"........

**SKYLINE INTERNATIONAL TRAVEL CORP.,**

307 East 44th. Street Suite 514
New York, N.Y. 10017

*All domestic and International Travel.*
*Prompt and Excellent Service.*
*Competative Air Travel Fares.*

For more information please call:
Mr. VIVIAN
Chairman

Tel : 212-573-9016
212-370-9392
Telex : (ITT) 4941370
(answer back) SKYLINE

## TELUGU JYOTHI PEN PAL CONNECTION

We are starting this column to facilitate for the youngsters to know about the people and the happenings all over the United States and India too. Once we receive the following declaration completed and duly signed, we will publish the names in Telugu Jyothi. You can write to them provided that you have also sent in the signed declaration. .. Editor

---

### DECLARATION

NAME:______________________; BIRTH DATE:______________________

ADDRESS:______________________________________________

HOBBIES:______________________________________________

I______________________ am participating in the Telugu Jyothi Pen Pal Connection. I agree that Telugu Jyothi, TFAS or any members of the Society are not responsible for any of the outcomes that may arise because of this column.

DATE:______________ SIGNATURE:______________________

Children under 18 wishing to participate in this Pen Pal Connection must have the signature of a parent or guardian.

I understand the above conditions and do not have any objection for ______________ to participate in the Pen Pal Connection.

DATE:____________ SIGNATURE OF A PARENT OR GUARDIAN______________

Please mail to (including a stamp): Telugu Jyothi Pen Pal Connection
c/o Anupama Kattoju, 2 Sockman Boulevard
Mahwah, NJ 07430

Good Luck.........Welcome..........Good Luck..........Welcome............ Good Luck....

TFAS PEN PALS: The following have sent their acceptance forms. When corresponding please include the code number.

PPW01. Ms. Sangeeta Abkari, 13 yrs. Reading books, Tennis, Indian Classical Dance, Playing piano. 811 Manhattan Avenue, Washington Township, NJ 07675.

PPW01. Ms. Sunita Abkari, 19 yrs. Reading books, Indian Classical Dance, Playing Piano, Tennis. 811 Manhattan Avenue, Washington Township , NJ 07675.

PPM03. Mr. Stish K. Vegesna, Pen Friendship, Shuttle Badminton, Cricket, Get together, Reading Telugu books, 21 Yrs. 41 Silver Lake Road, Staten Island, NY 10301

PPW04. Ms. Anupama Kattoju, 19 yrs. Drawing, Swimming, Listening to American and Telugu Songs. 2 Sockman Blvd. Mahwah, NJ 07430.

PPM05. Mr. Kishan K. 21 yrs. Pen Friendship, 1050 Markham Road, #803, Scarborough, Ontario M1H 2 Y7, Canada

PPM06. Mr. Ramu Penta, 9 yrs. Ice Skating, other sports, Playing with Computer. 16 Stephanie Drive, New Milford, CT 06776.

PPW07. Ms. Sirisha Golthi, 17 yrs. Coin collecting, Writing Poetry, Playing Piano. 262 Park Avenue, Passaic, NJ 07055.

PPW08. Ms. Gita Viswam, 10 yrs. Reading, Bike riding, Listening to Radio plays, Playing with hair, Watching TV Playing Flute. 826 Inman Av. Edison, NJ 08820

PPM09. Mr. Srikant Maroju, 11 yrs. Playing all types of sports, collecting football cards, listening to Heavy Metal Music. 619 Chestnut St. Washington Twp. NJ 07675

PPW10. Ms. Sandhya Rao, 21 yrs. Tennis, Ice Skating, Reading, Other sports. 229 Chestnut Hill Dr. Liverpool, NY 13088

Please encourage your friends to get more friends. Please make sure they sign the PenPal Form. Your ideas are appreciated.

### YOUTH, PLEASE READ THE FOLLOWING.

We have been hearing a lot from the youth that there is tremendous amounts of constraints put on them by us, (the first generation immigrants) and complaints that the FGIs do not know the needs and wants of the school-going and adoloscent children and youth. We would like to listen to your views. We are all trying very hard to understand the wants and provide the necessary advice and help to everybody. **We have been trying to reach you through "TELUGU JYOTHI" and through cultural funcitons. Please express your opinions through our journal. There is no use to complain without using the FORUM TO VOICE YOUR VIEWS.** If you do not want your name to appear, you can do so. But please sign and give your address. Editor will only know the origin. .. ED.

## A LETTER FROM OUR YOUTH MEMBER

Dear Editor:

My family, as you well know, is a long-standing supporter of the Telugu Fine Arts Society (TFAS). I have observed TFAS for the past few years and would like to make some suggestions for the good of our organization. I feel that I am qualified to make suggestions pertaining to the youth of this organization.

First, I suggest that TFAS begin an annual essay contest. The topic will change every year. Contestants will be grouped by grade. It is essential that all in the Indian community come to know about this essay contest. I suggest that this be achieved through advertising in such newspapers as India Abroad. Naturally, news of the essay contest would be published in Telugu Jyothi. Prizes would be given in the categories: 9-12 grade, 6-8 grade - First: $100, Second: $50, Third: $25.

Speaking through the eyes of a youth I can state confidently that more interest in TFAS will be generated by such a contest. Topics would relate to our Indian Heritage. They could vary from religion, the caste systems, to current politics (such as the Sikh homeland issue). There would be a 500 word limit. As the essay contest becomes more well known throughout the U.S., so will its sponsor, TFAS. I would be willing to do the necessary work to coordinate such an activity. I feel that this is one of the better activities TFAS can undertake for its youth.

Second, I suggest the permanent establishment of a kids' corner in Telugu Jyothi. It would be similar to India Abroad's. I have seen Telugu Jyothi publish articles about exceptionally outstanding Telugu youth, such as Laxmi Poruri. However, this would be on a slightly smaller scale. Whenever children win something such as an essay contest, or are chosen to participate in a selective organization (such as New Jersey Governor School) I feel ti should be printed. Among the advantages I see for such a section are that youth may see how their fellow peers have succeeded, and be motivated to work harder to participate in similar activities. Also, children take more pride in their heritage upon seeing someone they may know doing well. As for adults, they can see how well the kids being brought up here really are doing. I know many of the kids have something that they excel in, and they should be praised for it.

I hope my suggestions prove valuable to TFAS and Telugu Jyothi. Together, we can work to make a stronger and more dynamic organization for preserving our culture. If you have any questions, please feel free to call me.

Thank you for your time,

Sd/-
Sapan Polepalle

**Telugu Jyothi is very much pleased to receive such an inspiring letter from Sapan. We encourage all such activities. This is your journal and it all depends on you how to use it to your advantage. If you would like to participate in such activities as above, please call Sapan at (201) 264-7422 or the editor (201) 463-0876. We also have a Youth Cordinator Trustee, Ms. Bharati Kintala. You can also call her at (201) 580-0991. .....Editor.........**

##############################################

**WATER -- THE WAY IT USED TO BE**

NSA BACTERIOSTATIC WATER TREATMENT UNITS

- **Costs less than 3 cents per gallon!**
- **3 year Home Warranty!**
- **Can buy on Easy Installments!**
- **Answer to cleaner and safer water!**
- **Removes Chlorine, Bad Taste, Odors!**
- **Inhibits bacterial growth within the unit!**
- **No filters change ever!**
- **Price range $49 (portable) to $539 ( Whole House)**

For Further Information and Free Brochure

Contact: **Ramesh, Cartwright & Associates**
**32 Hadler Drive, Somerset,**
**New Jersey 08873.**
**(201) 819-4668**

Name: ______________________

Address: ______________________

______________________

Phone: ______________________

Profession: ______________________

##############################################

*DEEPAVALI TRADE FAIR*

- *Promote your products (Jewellery, clothes, pickles, spices, services etc.) through Deepavali Trade Fair!!!!*
- *Set up a booth, publicize and win the Telugu masses during the Grand Gala Deepavali Celebrations!*

*Special Attractions!!!!!!*

* *Performances with the most popular Cine Artistes and Local Talents*

** *A Raffle draw and Win Big Money!!!!*

***For Further information regarding the Organization of these Special Events or if you want to set up a booth in the Trade Fair: Please Contact:***

***DR. M.D.N. RAO, (201) 627-8245/8491***
*BEFORE 31ST AUGUST, 1988.*

TELUGU JYOTHI IS THE ONLY TELUGU MONTHLY IN USA DISTRIBUTED NATIONALLY .....
JOIN US BY FILLING THE FORM ON P.

*CHILDREN'S COMPETITIONS *****CHILDREN'S COMPETITIONS*****CHILDREN'S COMPETITIONS**********

*"HEY! TELUGU CHILDREN!!!!! COME ON AND EXPLORE YOUR TALENTS! WIN ATTRACTIVE PRIZES!!!!!!"*

**TELUGU FINE ARTS SOCIETY PROUDLY ANNOUNCES THE FOLLOWING COMPETITIONS FOR THE CHILDREN**

# Short Stories & Cartoon Competitions

*RULES:*

- *Children must be under 18 years of age. (Different prizes for different age groups)*
- *Stories must be original and should be related to the life of Indians in India and Abroad.*
- *Story could be written in English or Telugu limited to Four (8½"x11" typed on one side double spacing only) pages with a maximum of 1000 words. This applies to Telugu too.*
- *Cartoons should be non-political and original and drawn using black ink or a charcoal pencil.*
- *Entrees can be more than one with no limit on number of entrees per person. Entrees should contain a statement that they are original and not copied from anywhere.*
- **All entrees should be sent to the Editor, Telugu Jyothi, 1 Wood Lake Drive, Piscataway, NJ 08854, on or before 31st August, 1988 and should be attested by the parents indicating the child's age and their willingness for the child's participation in the short story/cartoon competition.**
- *All rights are reserved by the editorial committee of "Telugu Jyothi" and the winners will receive attractive prizes during the Deepavali Celebrations of 1988.*

**for further information, please contact:** DR. M.D.N. RAO, (201) 627-8245/8491 OR
MRS. INDIRA KOLLI, (914) 357-1196



# తెలుగు కళా సమితి

# *వన విహార కార్యక్రమము*

జూలై 24, 1988, ఆదివారము, ఉదయం 10.30 కు
నాబ్ హిల్ గ్రోవ్, కలోనియల్ పార్క్, సమర్‌సెట్ న్యూజెర్సీ
వానవచ్చినయెడల: జూలై 30, 1988, శనివారం, ఉదయం
10.30 కు గ్రోవ్ 1, జాన్సన్ పార్క్, పిస్కాటవే, న్యూజెర్సీ
కార్యక్రమములో పిన్నలకు, పెద్దలకు, ఆటలపోటీలు,
టెన్నిస్, నౌకాయాత్రలు, ఇష్టాగోష్ఠులు మొదలైనవి.

THE TELUGU FINE ARTS SOCIETY, INC.
PRESENTS

## A PICNIC PROGRAM

On JULY 24, 1988, SUNDAY, AT 10.30 A.M.
*KNOB HILL GROVE, COLONIAL PARK, SOMERSET, NJ

"RAIN DATE" JULY 30, 1988, SATURDAY, 10,30AM
**GROVE NO.1. JOHNSON PARK, RIVER ROAD, NEW PISCATAWAY, NEW JERSEY.

The program includes sun and fun with lots of games for children and adults, tennis, boat rides and enlightening conversations.

FOR FURTHER INFORMATION: MR. KRISHNA VEMURI (201) 249-8468, MR. RAMA K. CHALIKONDA (201) 873-2420, MR. MAHESH SALADI (718) 458-6290. COME ONE AND ALL.

Directions: * Colonial Park: NJTP to Exit 10 to Rte. 287 North°, GSP South to Exit 129 to Rte 287 North°, Rte 1 to Rte 287 North°, Verrazano Narrows to 440 South to Rte 287 North°-- °On 287 North or South to Exit 6 (Easton Avenue, Rte 527 South -2nd light right turn onto Cedar Lane - After light keept to right to 514 West After ½ mile follow Colonial Park sign (right turn onto Metlars Lane) - Right on Colonial Drive - Follow Knob Hill Grove next to children's playground after Tennis Courts.

RAIN DATE: ** Johnson Park: NJTP to Exit 9 to Rte 18 North°, Rte 1 to Rte 18 North°, GSP °On Rte 18 North make a right at 3rd light onto River Road - Make the first right- At intersection make a left - Follow Grove 1 signs - Parking at the lot. Verrazano-Narrows to Rte 440 South to 287 North°, GSP South to Exit 129 to 287 North°, GSP North to 287 North°-°Rte 287 North or South to Route 18 South towards Highland Park. - After Metlar's Lane (5 or 6 lights) make the first right - At intersection make left and proceed to Grove #1. Rte 27 to River Road in Highland Park - After Cedar Lane left on Rose Road and right in intersection Proceed to Grove # 1

శ్లో॥ జనితాచోపనీతాచా యేనవిద్యోపదిశ్యతే।
అన్నదాతా భయత్రాతా పంచైతే పితరస్స్మృతాః॥
తా. కన్నతండ్రి, ఉపనయనంబు చేసినవాడు, విద్య చెప్పినవాడు, అన్నంబిడినవాడు, భయమునుండి కాపాడినవాడు ఈ యైదుగురు తండ్రులు.


RK VIDEO DUB
PAL • NTSC • SECAM

PROFESSIONAL QUALITY CONVERSION OF VIDEO CASSETTE THROUGH:

**DIGITAL SYSTEM**

PAL to NTSC, NTSC to PAL, SECAM to NTSC, VHS, BETA, U-MATIC (¾")

ASK FOR BELANI

**R.K. VIDEO DUB, INC.**

60-15 ROOSEVELT AVE., WOODSIDE, N.Y. 11377
(718) 639-2881 • (1-800) 851-8514

We have made it more convenient for you now. Just drop off your tape at SAM & RAJ in Jackson Heights. We will collect it, convert it and leave it at SAM & RAJ for you to pick up.


DIGITAL COMPUTERIZED MACHINE

ASK FOR LILU SAM AND RAJ (718) 803-1013

WE DO VIDEO COVERAGE OF WEDDINGS
$35 — ½ Hour (min. 3 Hrs.)

**SPECIAL OFFER**

**GET $5 OFF**

Regular Price of $39.95 per tape up to 3 hours
WITH THIS COUPON
(Limit 1 coupon per conversion. Offer expires 7/31/88.)

EXTRA COPY $15 ONLY



PAUL R. RAJAN

ATTORNEY AT LAW

*Real Estate
*Personal Injury
*Corporate Law
*Commercial Law
*Wills & Trusts
*Estate Planning
*Matrimonial
*Immigration
*Tax

2 LINCOLN HIGHWAY
EDISON, NEW JERSEY 08820
Phone: (201) 321-1991

Member of NJ & NY Bar



# సానుభూతి

న్యాయపతి కమలా రాంజీ

పది లీటర్ల పాలు పట్టే పెద్ద స్టీలు గిన్నె! జిగ్ జిగ్‌మని మెరిసిపోతూ చాలా బాగుంది. ఎక్కడైనా లొత్తలు వున్నాయేమోనని కిందా మీదా తిప్పి చూసేను.

"అమ్మా! మరొక చీర వెయ్యండమ్మా. ఆ గిన్నె యిచ్చేస్తాను" అంది స్టీలు గిన్నెలమ్మే మనిషి.

"ఇప్పటికే మంచి చీరలు అయిదు యిచ్చేసాను. పాంట్లు, షర్టులు, మేక్సీలు యివన్నీ యిచ్చేను. మరి లేవు నా దగ్గర" అన్నాను. "ఎవరి కోసం యివ్వరు? అంతమంచి చీరలు యిచ్చేను. అదే యిస్తుంది!" అన్న ధీమాతో. ఇంకా చీరలు వున్నా యివ్వదల్చుకోలేదు. నేనూహించినట్టుగానే అది ఆ బట్టలన్నీ మూట గట్టి బుట్టలో పెట్టింది.

"అమ్మగారూ! ఈసారి యింకా ఎక్కువ చీరలు యివ్వాలి. బట్టలు మరెవ్వరికీ యిచ్చేకండి. నాకే యివ్వండి. నేను మళ్ల వస్తాను" అంది అది.

"అలాగే లేవే" అన్నాను కొత్త గిన్నెను చూసుకుని మురిసిపోతూ. నిజం చెప్పాలంటే ఆ స్టీలు గిన్నె మీద మోజు కొద్దీ రోజూవాడుతున్న చీరలు కాస్తమంచివి తీసి దానికిచ్చేసాను. ఇంటి నిండా స్టీలు సామాన్లు వున్నా యింకా స్టీలు పిచ్చి పోలేదు నాకు. ఆడవాళ్ళందరికీ అంతేనేమో. అయిదు నిమిషాల కిందటే వచ్చిన విజయ, నా చేతిలో వున్న స్టీలు గిన్నెని, నేను యిచ్చిన చీరల్ని మార్చి మార్చి వింతగా చూస్తోంది.

"గిన్నె చాలా బాగుంది ఆంటీ! దళసరిగా కూడా వుంది" అంది గిన్నెను మెచ్చుకుంటూ. ఆ చీరలు ఎంత మంచివో, ఒక్కొక్క చీర నేను ఎన్నిసార్లు కట్టుకున్నానో వగైరా విషయాలన్నీ పూస గుచ్చినట్టు చెప్తున్న నేను సడన్‌గా విజయ కట్టుకున్న చీరవైపు అనుకోకుండా చూసేను. విజయ చీర బాగా వెలిసిపోయి వుంది. చీరకి కుట్టిన ఫాల్ వూడి పోయింది. కుచ్చెళ్ళ దగ్గర కొంత చిరిగిపోయి వుంది. చక్కని పిల్ల... ఈ చింకి చీర కట్టుకోవడం ... విజయని చూస్తుంటే నాకు జాలి వేసింది. చాలా ఆత్మాభిమానం గల అమ్మాయి. ఎక్కడా బయటపడదు. గొప్ప గుట్టు యింట్లో వస్తు యిన్నా పంచ భక్ష్య పరమాన్నాలు తిన్నంత సరదాగా మాట్లాడుతుంది పైకి. తన కష్టాలు తన యిబ్బందులు మూడో కంటి వాళ్ళకి తెలియకుండా జాగ్రత్త పడుతుంది. ఎవర్నీ ఏదీ చేయి చాచి అడగదు. అంత అభిమానవతి! ఆ అమ్మాయి చీర చూస్తే చాలు వాళ్ళ పరిస్థితి అర్థమైపోతుంది ఎవరికైనా. నేను యిందాక స్టీలు గిన్నెల దానికి యిచ్చిన చీరలు విజయ కట్టుకున్న చీర కంటె వెయ్యి రెట్లు బాగున్నాయి. ఆ సంగతి విజయకి తెలుసు. అందుకే అంత మంచి చీరలు నేనిచ్చేస్తుంటే పాపం కళ్ళు విప్పార్చుకుని చూసింది. నా దగ్గర యింకా చాలా చీరలున్నాయి. అన్నీ మంచివే. ఏం చేసుకోను అన్ని చీరలు! ఎక్కడి కెళ్ళినా ఆయన నా కోసం తనకి నచ్చిన చీరలు కొనితెచ్చి పోస్తుంటారు.

"ఎందుకండి నాకిన్నిచీరలు? సాధారణంగా ఎవరిళ్ళకి అట్టే వెళ్ళను కదా. ఎందుకు తెస్తారు! డబ్బు దండగ" అన్నా వినిపించుకోరు. అదొక సరదా ఆయనకి. ఆయన తెచ్చిన వాట్లో నాకు నచ్చనివి కొన్ని వున్నాయి. అవి ఆయన తృప్తి కోసం నాలుగైదు సార్లు కట్టుకుని వుంచేసాను. విజయని చూస్తుంటే ఒక ఆలోచన వచ్చి లోపలికి వెళ్ళాను. బీరువా తలుపు తీసి నాకు నచ్చని చీరల్లో కొన్ని తీసి యివతల పెట్ట విజయని పిలిచేను.

ఆడవాళ్ళకి చీరలు మాడ్డం అన్నా, నగలు చూడ్డం అన్నా భలే సరదా. విజయ ఆశ్చర్యంగా ఆ చీరలు వైపు చూస్తోంది. నేను విజయ వైపు చూస్తున్నాను. ఆ పిల్ల కళ్ళల్లో ఆశ్చర్యం. పెదవుల విరుపులో నిరాశ నాకు స్పష్టంగా కనబడుతున్నాయి.

"ఈ రెండు చీరలు నువ్వు కట్టుకో విజయా! ఏమీ అనుకోకు నేనిలా అన్నానని. నీకు చీరలున్నాయిలే. కాని ఈ చీరలు నీ వంటికి బాగా నప్పుతాయని!" అనే మనసుని కించపర్చకుండా కాపాడాలనే వుద్దేశంతో అన్నాను.

"ఎందుకు ఆంటీ! నాకు బోలెడు చీరలు వున్నాయి. నాన్నగారు ప్రతీ పండక్కి చీరలు తెస్తారు!" అంది మొహమాటంగా. అది ఎంత పచ్చి అబద్ధమో నాకు తెలుసు. కాని ఆ పిల్ల బాధ పడుతుందని వూరుకున్నాను.

"ఫర్వాలేదు. కట్టేసుకో నాకు లెక్కలేనన్ని చీరలు వున్నాయి. నువ్వు కట్టుకుంటే ఈ చీరలకి అందం వస్తుంది" అని బలవంతంగా ఆ అమ్మాయి చేతిలో పెట్టేను. అంత ఆత్మాభిమానం గల పిల్లకు ఈవిధంగా సహాయపడుతున్నందుకు నా మనసు ఆదో విధమైన తృప్తితో నిండిపోయింది. ఆ చీరల మీద మోజు కొద్దో, లేక తన యింటి ఆర్థిక పరిస్థితి గుర్తుకొచ్చో లేక నేనేమను కుంటానవో, మొత్తం మీద మొహమాటపడ్తూనే ఆ చీరలు తీసుకుని వెళ్ళిపోయింది.

మర్నాడు మా పొరుగింట్లో అవుతున్న పెళ్ళికి నేను, మా అమ్మాయి దీప వెళ్ళాం. అక్కడ విజయ నేనిచ్చిన చీర కట్టుకుని వుంది. ఆ అమ్మాయి ముఖంలో వింత వెలుగు. "ఆంటీ!" అంటూ సరదాగా నా దగ్గర కొచ్చి కూర్చుంది. చాలా మంది పేరంటాలతో హాలంతా నిండిపోయింది.

మా దీప పదిహేనేళ్ళది. టెన్త్ పరీక్ష రాసింది మొన్ననే. అది విజయ కట్టుకున్న చీర వైపు అదే పనిగా చూడ్డం మొదలెట్టింది.

"విజయా! ఇది మా మమ్మీ చీర కదూ. నువ్వెందుకు కట్టుకున్నావు? మా మమ్మీ నీకు యిచ్చేసిందా? నువ్వు అడిగేవా?, మమ్మీనే యిచ్చిందా? ఒకసారి కట్టుకుని యిచ్చేస్తావా? ఎప్పటికీ వుంచేసుకుంటావా? ఏయ్ విజయ చెప్పు!" దీప విజయ భుజాలని కుదిపేస్తూ అంత మందిలో గట్టిగా అడుగు

లోంది. అందరూ యిటే మాడ్డం మొదలెట్టారు. విజయ ముఖం నెత్తురు లేనట్టుగా తెల్లగా పాలిపోయింది. అసలే పౌరుషం, ఆత్మాభిమానం ఎక్కువ ఆ పిల్లకి!

దీపకి ఎక్కడ ఎవరితో ఎలా మాట్లాడాలో బొత్తిగా తెలీదు. దీని మాటలకి పాపం విజయ ఎంత నొచ్చు కుందో! నా గుండెలు దడదడలాడేయి. విజయ మానసిక స్థితి నేనూహించగలను. దీపని ఈడ్చి లెంపకాయ కొట్టాలనిపించింది. కాని అంత మందిలో ఆ పని చెయ్యలేక దీప వైపు కొర్రకొరచేసి చూసేను. అయినా మొద్దు పిల్ల అర్థం చేసుకుంటే కదా!

"సోన్లే. మా మమ్మీకి చాలా చీరలున్నాయి. పాపం నీకు చీరలు లేవు కదా. ఇది నువ్వు వుంచేసుకో" ప్రపంచంలో ఎలాంటి యిబ్బందులైనా భరించగలంగాని సానుభూతి భరించలేం!

"దీపా" అరిచేను గట్టిగా. "సోర్మయ్. నీకెందుకు అనవసరమైన ప్రసంగం" కసిరేను. దాంతో నోర్మూసుకుంది దీప. కాని ... కాని అనుకోని విధంగా సడన్‌గా... విజయ లేచి వెళ్ళిపోయింది. జరగబోయేది వూహించిన నేను ఇంటి కొచ్చిన తర్వాత దీపని పిల్చి గట్టిగా మందలించేను.

"నీకు ఒకరి మీద సానుభూతి కలిగి ఏదైనా వస్తువు యిచ్చేననుకో. ఆ వస్తువు యిచ్చినట్టుగా నువ్వు మర్చి పోవాలి. మాటిమాటికి పది మందిలో గుర్తు చేస్తూ "ఇది నేను ఇచ్చేను" అని చాటి చెప్పుకుంటే ఇచ్చిన దానికి ఫలితం వుండదు. అవతల వాళ్ళ తక్కువ తనాన్ని ఎత్తి చూపినట్టుగా వుంటుంది. అది గొప్ప, గర్వం అనిపించుకుంటుంది. మనం తెల్సినా తెలియకపోయినా ఎదుటి వాళ్ళ మనసు కష్టపెట్టకూడదు" ఈ మాట అంటే ఎదుటి వాళ్ళు ఏమనుకుంటారు?" అని ఆలోచించి ప్రతీ మాటా మాట్లాడాలి. ఏ కొంతగా సందేహం వుంటే యింటికి కొచ్చేక నన్ను అడగాల్సింది. అంతేగాని అలా నలుగురిలో ఆ అమ్మాయి పరువు తియ్యడానికి నీ కెవరిచ్చేరే అధికారం! పాపం ఆ పిల్ల ఆత్మాభిమానం దెబ్బతింది!"

"సారీ మమ్మీ. మరెప్పుడూ అలా మాట్లాడను" అంది దీప. తల వంచుకుని నేను భయపడినట్టుగానే ఆ మర్నాడు పొద్దున్న విజయ నేనిచ్చిన రెండు చీరలు కాగితంలో చుట్టి తిరిగి యిచ్చేస్తూ అంది.

"మా నాన్నగారు కోప్పడ్డారు అంటే. నీకు బోలెడు చీరలు వున్నాయి కదా. ఎందుకు యితరుల చీరలు కట్టు కోవడం అని అన్నారు!" ఆ పిల్ల కళ్ళు ఎర్రబారి వున్నాయి.

"విజయా... "నేనేదో చెప్పబోయేంతలో ఆ పిల్ల పరుగెత్తినంత వేగంగా వెళ్ళిపోయింది.

ఎందుకో తెలీదు గుండెను పిండేస్తున్నంత బాధ. ఏడుపు వచ్చేసింది.

"ఈ దీప లాంటి వాళ్ళు ఎదుటి వాళ్ళ మనస్సు కష్ట పెట్టకుండా మాట్లాడ్డం ఎప్పుడు నేర్చుకుంటారు?" అనుకున్నాను బాధగా. ●

<u>ఇది పరిష్కారమా?</u> (ముగింపు): తిన్న ఆమె అభిమానం రెచ్చిపోయింది. మండుతున్న మనసు అజ్యం పోసింది. సహనమనే చెలియలి కట్ట తెగిపోయింది. నిలువెల్ల పగిలి నెత్తురు కారుతుంటే దావానలమై పక్కకు చూసింది. కనిపించిన సైకిల్ రాడ్‌ని చేతిలోకి తీసుకుంది. మొహం దెబ్బల బాధకన్నా దెబ్బ తీసుకుంది.

## "మందార మకరందాలు" నుండి పోతన కవితకు సినారె వ్యాఖ్య

సిరికిం జెప్పఁడు, శంఖచక్రయుగముం
    జేదోయి సంధింపఁ, డే
పరివారంబును జీరఁ, డభ్రగపతిం
    బన్నింపఁ, డాకర్ణికాం
తరధమ్మిల్లముఁ జక్క నొత్తఁడు, వివా
    దప్రోత్థితశ్రీకుచో
పరిచేలాంచల మైన వీడఁడు గజ
    ప్రాణావనోత్సాహి యై.

శ్రీమన్నారాయణుడు స్థితికారకుడు. స్థితి శిష్టరక్షణలో ఉంది. అందుకే ఆ మహా ప్రభువు అంతగా సంరంభించినాడు. అర్ధాంగితో నైనా ఆమాట చెప్పలేదు. పోనీ... సమరసామగ్రినైనా సమకూర్చుకోలేదు. గబుక్కున వెళ్ళాలంటే గరుడవాహనం అవసరం కదా? అదీ అవసరం అనిపించలేదు ఆ ఆపన్నప్రసన్నునికి. ఇంతకూ సాధురక్షణకు సాధనాలతో నిమిత్త మేమి? భక్త పోషణకు పరివారంతో అవసర మేముంది? నిజమే. ఆ విశ్వపతికి ఇవేవీ అక్కరలేదు. నిస్సహాయుడుగా నిరాయుధుడుగా దుష్టసంహారం చేయగలుగుతాడు. కాని, ఉన్న చిక్కంతా అతని చేతిలోనే ఉంది;- ఆ చేతికి చిక్కుపడిన చేలాంచలంలో ఉంది. తనకు చెప్పకుండా ఆయన వెళ్ళిపోయినా ఆయమ్మ కాదన లేదు. కాని, ఆయన చేతిలో ఉన్న తన చేలచెరగు మాటేమిటి? "ఇదేమిటి" అని అడిగితే వినే స్థితిలో ఉన్నాడా ఆ వైరినాయన? మరి అడగకుండా తా నెలా ఉండగలుగుతుందంటారు?...

మదన్ ఆమె ఆలోచనేమిటో తెలుసుకునే లోపలే రెప్పపాటులో అతని తలమీద దెబ్బవేయడం వెంటనే అతను కుప్పలా కూలిపోవడం క్షణంలో జరిగి పోయింది.

స్థాణువులా నిల్చున్న లత మనసులో ఒకేఒక్క ప్రశ్న "ఇది పరిష్కారమా?...."

(స్వాతి మాస పత్రిక, జులై '83)



# పరిష్కారం [రెండవ భాగం] (మే 1988 సంచిక తరువాయి)

** డా॥ నందివాడ పుతలీబాయి, హైదరాబాదు.

రామ: బావ ఉన్నాడమ్మా.

శేషమ్మ: రండి అన్నయ్యా. మతి స్థిమితం లేకుండా ఉన్నాము. మీ బావ కంటిమీద కునుకుతీసి ఎన్నాళ్ళయ్యిందో!

రాము: అంతేమరి. అయినా చిలక్కి చెప్పినట్లు చెప్పా గదమ్మా మీకు.

శేషమ్మ: ఆ. మనది తప్పు కాదులే.

వెంక: రా బావ.

రాము: ఆ. సాంబయ్య శేషమ్మ పొలానికి ఒప్పుకున్నాడు. నీది ఏకఖండం కదా పెద్ద ధర రావాలి. కష్టమౌతోంది.

వెంక: ఏదో చూడు బావ.

రామ: దస్తావేజులు తెచ్చా. చూడు చెల్లెమ్మా.

శేష: నేను చూసేదేమిటి? ఎక్కడ సంతకం పెట్టాలో చెప్పు. శేషమ్మ వ్రాలు అని రాస్తా.

వెంక: సీతమ్మ పెళ్ళి ఇంత ప్రేమగా తలపెట్టా. నిర్విఘ్నంగా జరగాలి. రేపే వినాయకుడికి ముడుగట్టు. రేపు డబ్బు రాగానే బంగారం, బట్టలు కొనాలి. అన్నిటికీ బావదే ఉపకారం. మనదేం లేదు.

రామ: ఎంత మాట బావా. నీ పొలానికి కూడా ధరపలికాక అనుపోనీ. నేను పనయ్యాక రెండ్రోజుల్లో వస్తాను.

వెంక: నేనే వస్తాలే బుధవారం సాయంత్రం. భోజనానికి రానులే.

రామ: రామయ్యారా. లేకపోతే సీతమ్మ పెళ్ళికి నన్ను పిలవ్వు.

రామ: ఇంకా రాలేదేమిటా అనుకున్నాను. రా. నిండా నూరేళ్ళు ఆయుష్షు!

వెంక: ఎందుకు బావా!

రామ: ఇద్దరు కొడుకుల పెళ్ళి చేసి బారెలాగా పోరగడానికి! సరే! నిన్న లక్ష్మయ్యసెట్టిని కలిశాను. అదృష్టవంతుడివి. ధరబాగా పలికింది. లక్ష బయానా ఇస్తాను మిగతాది వారం రోజుల్లో ఇస్తానన్నాడు.

వెంక: అమ్మయ్య. చల్లటి మాట చెప్పావు బావా!

రామ: సెట్టి గుర్తున్నాడా! మనతో ఫస్టుఫారం చదివి మానేసాడు.

వెంక: ఆ. గుర్తున్నాడు. కొడుకు పట్నంలో పెద్దచదువు చదువుతున్నాడు. ముహూర్త బలం మంచిదే. ఇంకా పెళ్ళికి పది రోజులుంది. ఫరవాలేదు. ఏమంటావు.

రామ: నిజమే. భోజనానికి పద.

వెంక: పద. కాని, కడుపు నిండిపోయింది కదా- నీ చల్లటి మాటతో.

### * పెళ్ళి పందిరి *

పందిరి నిండుగా జనం. పెళ్ళికొడుకుని, పెళ్ళికూతుర్ని చూసి వచ్చిన వారంతా ముచ్చట పడతారు.

ఒకామె: జంట బాగుంది. సీత ఎంత చక్కగా వుంది!

ఇంకొకా: అదృష్టమమ్మా.

మూడో: అదృష్టమే మరి. మేమూ పోశాం లక్షలు! చీకట్లో మెతకాలి అయ్యన్ని. పైగా ఎప్పుడూ పీడింపే.

రెండో: దేనికి?

మూడో: మేం బ్రతికున్నందుకు! డబ్బుకమ్మా డబ్బుకి! అమ్మాయి పుట్టింటికొచ్చిందన్న సంతోషం లేదు కదా! వచ్చినప్పుడల్లా డబ్బు కురిపించాల్సిందే. ఏమిటో గొడవ పడుతున్నట్లున్నారే- వియ్యంకులు. అంటెక్కా.

### * దూరంగా *

వెంక: ఒక్క ఐదువేలు తక్కువయ్యాయి. ఇంకా రామయ్య రాలేదు. గంటలో వస్తాడు. కొంచెం కానీయండి బావగారూ!

నార: ఇప్పుడే వస్తానని వెళ్ళాడు. ఏమిటండీ. పెద్దమనిషి ఇలాగ చేసాడు.

మాణి: ఏమిటండీ గుసగుసలు!

నార: డబ్బు తక్కువుంది. రామయ్య రాగానే ఇస్తానంటున్నాడు.

మాణి: నేను ఏదో గొడవుందనే అనుకున్నాను. అదిగో వస్తున్నాడాయన!

నార: రండి. రండి. మా వియ్యంకుడు మీకోసం ఎదురు చూస్తున్నాడు.

రాము: ఏలా రండి. ఉక్కగా వుంది.

నార: మీకు ఉక్కగా వుంది. నాకు ప్రాణమే పోతోంది. ఏమిటీ నాటకం.

రాము: [జేబులోంచి కాగితాలు తీసి చూపించి] కావలిస్తే చూడండి. సెట్టి డబ్బివ్వాలి. మంచివాడు. మాట తప్పడు. కానీ హఠాత్తుగా గుండెపోటువస్తే మద్రాసు తీసికెళ్ళారట. ఎవరూ లేరింట్లో. రేపు మిగతా సొమ్మిచ్చేస్తాం.

నార: మీరిప్పుడివ్వాలి.

రాము: ఉన్నదంతా ఇచ్చాను. కొంత సర్దుకోండి. మీరూ ఆడపిల్లలున్న వారు.


**Livingston Pediatrics**
(Limited to infants, children & adolescents)

**RAMALAKSHMI YERRAMILLI M.D.**

****************************************
VISIT OUR NEW OFFICE IN EAST BRUNSWICK, NJ
****************************************

BY APPOINTMENT

345 LIVINGSTON AVE.
NEW BRUNSIWCK
NJ 08901
(201) 246-7171

85 BRUNSWICK WOOD DR.
EAST BRUNSWICK
NJ 08816
(201) 238-6644

WEEKEND AND EVENING HOURS AVAILABLE



**RAO S. KALLURI**
Accountant
OFFERS PROFESSIONAL SERVICES
IN
* Accounting
* Book Keeping
* Payroll Taxes
* Income & Sales Tax

32 Valiant Road
East Brunswick
New Jersey 08816
(201) 390 - 9123

నారా: ఇలాంటిది వినడమే గాని చూడలేదు [గబగబ పెద్దపెద్ద అంగలేసుకుంటూ చలపతిని జబ్బపుచ్చుకుని లాగుతూ పీటలమీద నుంచి]

చల: ఏమిటి నాన్నా ఈ అసహ్యంగా [ఏడుస్తూ వెళ్తాడు]
[సీత కోపంగా చూస్తుంటే] రామయ్య బాధపడుతూ,

రామ: [కొడుకు దగ్గరకెళ్ళి] నాన్నా శేఖరూ, తండ్రిగా ఒకే కోరిక కోరుతున్నా- ఒక ఆడపిల్ల జీవితం నిలబెట్టరా!

శేఖరు: నీవన్నది నిజంగాని ఈలాంటి పరిస్థితులలో సీతని నా భార్యగా ఊహించలేను.
[పందిట్లో గలాభా. ఎవరికి తోచిన వ్యాఖ్యానాలు వాళ్ళు చేస్తారుండగా ఒక యువకుడు మండపం దగ్గరకొచ్చి]

మోహన్: అయ్యా రామయ్యగారూ, సీతగారూ, ఆమె తల్లిదండ్రులూ తదితర పెద్దలూ. నా పేరు మోహన్. నేను ఇంజనీర్ని. నాకు ఆస్థిమీద లేదు.

ఒకరు: ఎవరూ? రాజయ్య కొడుకా?!

రెండో: ఆఁ ఆఁ. తాగుడుతో పోయాడు!

మోహన్: రైట్. ఆ రాజయ్యగారి కొడుకునే. సీతగారికి ఇష్టమైతే ఆమె పీటలమీదికి రావచ్చు. ఆమె తల్లిదండ్రులకిష్టమైతే నన్ను పీటలమీదకి రమ్మంటే నేను సిద్ధంగా ఉన్నాను.

వెంక: ఉండుకన్నా నాయనా.
[సీత సజలనయనాలతో వస్తుంది. ఇంతలో రామయ్య నవ్వుకుంటూ "కామేశ్వరరావ్"- అనికేకవేసి చెవిలో రహస్యం చెబుతాడు. "బావగారూ, మాట" అని తెల్ల మొహం వేసిన నారాయణరావుని పిలుస్తాడు కామేశ్వర్రావు.

రామ: మీరు చిన్నబుచ్చుకోవడం ఏం బాగోలేదు. మన చేతుల్లో ఏముంది? ఎప్పుడెలా జరుగుతుందో ఎవరూ చెప్పలేం. అంతా ప్రాప్తమే అంతే. వీడు కామేశ్వరరావు. పిల్లనిస్తామంటున్నాడు. ఒక్కతే కూతురు. తరగని ఆస్థి. ఇక్కడ కూచున్న అమ్మాయి వాళ్ళ అమ్మాయి-

కామే: ఆ వంటిమీద నగలు దానివే. ఇప్పుడే తెచ్చిస్తా డబ్బు. పెళ్ళివాళ్ళకి చెప్పి చూడండి. తల్లి లేని పిల్ల. ఊళ్ళో సంబంధమని మోజుపడుతున్నా.
[నారాయణ మాణిక్యంతో మాట్లాడుతాడు].

మాణి: వడ్డాణం, కాసులపేరు, చంద్రహారం, బోలెడు నగకట్టుంది. పిల్ల బంగారంలాగా వుంది. రామయ్యగారు మనల్ని అభాసు కాకుండా రక్షిస్తున్నారు. కానీండి.
[చలపతి-దుర్గ, సీత-మోహనల పెళ్ళవుతుంది].

చల: మోహన్ ఆశయాల్ని ఆచరణలో పెట్టావు. నిన్నెలా అభినందించాలో తెలియడం లేదు.

మోహ: మన మీటింగ్‌లో అన్నట్లే ఇప్పుడూ అంటాను. నాకీ అవకాశం ఇచ్చినందుకు నీకు కృతజ్ఞతలు బ్రదర్.

చల: నన్ను క్షమించండి సీత.

సీత: క్షమించడానికేముంది లేండి. మా దుర్గని చేసుకున్నారుగా. అంతే చాలు. అభంశుభం తెలియని పిల్ల. ఏదైనా లోటుంటే సర్దుకుపోండి.

దుర్గ: ఆయనకేం చెప్పి లాభం పాపం. (నవ్వుతుంది) (చలపతి, మోహన్, సీత పకపకా నవ్వుతారు]

మాణి: ఏమండీ. దణ్ణం పెడుతున్నప్పుడు చూశాను. పెళ్ళి కూతురు కళ్ళేడుస్తున్నదే!

నారా: మాటాడకు మరి. ఇప్పుడే పరువుపోయుండి. ఇంటికెళ్ళాక చూసుకుందాం. రేపు గృహప్రవేశం కదా!

కామే: అమ్మాయి దుర్గా!

మాణి: సమయం చూసి మోసం చేస్తారా! ఏం పెద్దమనుషులు!

కామే: ఏమిటమ్మా మీరనేది! అభాసుపాలు కాకుండా రామయ్య చెప్పగానే ముందుకొచ్చినందుకు ఇదా శాస్తి నాకు!

నారా: కాలేడుస్తున్నది. చెవ్వకూడా కొస్త సన్నమేమో. చాల్లేబులే. కబుర్లు చెప్పొచ్చావులే. బ్లాకు మార్కెటీరు అనిపించావు.

కామే: కనకనే గంటలో డబ్బు సమర్పించా. పదిమందిలో పిల్లని చూసుకొని ఇలాగేనా మాట్లాడేది. రామయ్యబావా, కొస్త నా తరఫున మాటాడు.

నారా: ఆయన కూడా వచ్చాడా?!

కామే: నాకు తెలీకడుగుతా. ఏ లోటూ మా పిల్లకి లేకపోతే, ఏమంటని లక్షలిచ్చి మా బంగారుతల్లిని మీకిస్తాను. అందులో నా స్నేహితుడి కూతురికంత అన్యాయం చేస్తుంటే! నా బొట్టె పొంగిన పాలమీద నీళ్ళు జల్లి ఎరగదు. పనిమనిషిని పంపిస్తా- దానితో పనిచేయించండి.

మాణి: ఆడెందుకు- సి.ఐ.డి. పనికా?

చల: మీరు చాలా బాగా ఆడారు మావగారు. నా బుర్ర పనిచేసేట్లు చేసారు. అనుమానం ఊళ్ళో కనక్కొని, నిజం-చేయమని అంతర్యామి నన్ను తట్టి లేపింది.


# MADRAS SARI CENTER INC.

35-62 73rd Street, Jackson Hts., NY 11372
TELEPHONE: (718) 565-1202
By

**PADMINI KRISHNAMURTHY**

*Stockist in:*

- Kanchipuram & Dharmavaram Sarees
- Beautiful Japanese Polyester Sarees
- Corals, Jade, Pearls, Crystals etc.
- 24K Gold Coins, Bars, Bangles & Chains
- 22K Gold Jewellery—All Kinds

(Next to Udupi Restaurant)

కామే: నాయనా! నా బంగారు బాబూ!

చల: దుర్గ నా భార్య. కోటీశ్వరుడి కూతురు. ఆమెని ఎవరూ నొప్పించడానికి వీల్లేదు.

నారా / మామి: ఏమిటో. ఆ గావుకేకలు.

కామే / రాము: ఆవేశపడకు బాబూ.

చల: తల్లిదండ్రులు చెప్పినది సబబుగా లేకపోతే వారిని సమాధానపరచడానికి బదులు తలబ్బగొట్టేనది.

రాము: నీ తల్లిదండ్రులకే గాదు. ప్రతీవారికి, అంటే మా పిల్లవాళ్ళకి కూడా ఆశలుంటాయి. తన బిడ్డకి బంగారు భవిష్యత్తు కావాలని. తనకే అన్యాయం చేసుకున్నాడు మా బావ. మోహన లేకపోతే ఆ కుటుంబం గతి ఏమయ్యేది? గుండె నీరసం మనిషి ఏమైపోతాడోనని హడలిపోయాను. పెళ్ళికూతురు! మా సీతని అశోకవనంలో సీతలా శోకమూర్తిగా ఎలా భరించాలి నాయనా! నీ కుటుంబమే కాదు సంఘభవిష్యత్తు - తద్వారా దేశభవిష్యత్తు నీ మీద ఉందనుకోవాలి. నేటి యువతీయువకులదే ప్రధానం.

"వినదగు నెవ్వరు చెప్పిన
వినినంతనె వేగిరపడక వివరింపదగున్
గని, కల్ల, నిజము దెలిసిన
మనుజుడు పో నీతిపరుడు మహిలో సుమతీ."

ఈ చిన్నబడిలో చిన్నతరగతిలోనే చదువుకున్నాం. మరి పెద్దచదువులు చదివిన మీరూ ఇలాగైతే ఎలాగ. మాకు పాఠాలు చెప్పాలి మరి! కాస్త ఓర్పుగా, నేర్పుగా సంసారం చేసుకో. పెళ్ళాం బెల్లమయితే తల్లి అల్లం ఏమనక్కర్లేదు. సుఖపడు. సుఖపెట్టు అందరినీ.

చలపతి: నవ్వుతూ అందరికీ నమస్కారం పెడతాడు.

నారా: అయ్యా గాలీవానా తగ్గింది. అందరూ భోజనాలకుండి.

కామే: దుర్గ. ఏం చేస్తున్నావమ్మా. రా యిలాగ. [తల నిమురుతూ] అదృష్టవంతురాలివమ్మా. ఏమవుతావో అని భయపడ్డా తల్లీ! ఏం కావాలి నీకు.

దుర్గ: నాన్న, టెలిఫోను పెట్టించమ్మా

రాము: ఎందుకు దుర్గా!

దుర్గ: [నవ్వుతూ] వరకట్నం బావులూ, దుర్మరణాలు వింటూంటే భయంగా వుంది మామయ్యా.

చల: నిజంగా భయపడుతున్నావా దుర్గా!

దుర్గ: [పకపకా నవ్వుతూ] లేదు. పెద్దత్తలో, మామయ్యతో, సీతతో అందరితో కబుర్లు చెప్పొచ్చనీ!

రాము: ఓసి నీ ముల్లు బంగారం కానూ!

* అందరూ నవ్వుతారు. *

---

ఏమండీ జోగారావు ఉన్నాడా?

'లేరు - జైలు కెళ్ళారండీ'

'అయ్యో, జైలు కెళ్ళారా? మీరేమీ భయపడకండి, దిగులు పడకండి - పిల్లల్ని జాగ్రత్తగా చూచుకోవాలి. మీరు దిగులుగా వుంటే, పిల్లలు భయపడతారు.... ఎప్పుడు విడుదలవుతారట?'

'జైలులో ఎలక్ట్రిషియన్ పోస్టు వచ్చిందండీ - భోజనాని కొస్తారు, కాసేపాగితే'

—యన్ రామకోటేశ్వరరావు, వినుకొండ

## నారీ ప్రభోద గీతం

కదలి రండి - కదలి రండి
నవభారత యువతులార
వీరనారి వనితలార
" కదలి "

* అన్యాయం ఎదిరింపగ,
దుర్మార్గము అణచుటకై
ఎంతకాలమీ మౌనం, ఎంతకాలమీ సహనం
పురుషుల ఆధిక్యానికి, బలిపీఠపు యువతులార
" కదలి "

* ఆడదంటె అబల కాదు - ఆదిశక్తివమ్మ నీవు
కదలవమ్మ ఓ యువతీ
చూపవమ్మ నీ శక్తి
" కదలి "

* ఆదిశక్తి, పరాశక్తి, మహాశక్తి వమ్మ నీవు
వీరత్వపు ధారిణివై - దుర్మార్గుల సంహరించ
దుర్యోధన దుశ్శాసన సమానులగు రాక్షసులను
జుట్టుపట్టి, నేలకొట్టి, స్వార్థపరుల సంహరించ
" కదలి "

* నరకాసుర, దశకంఠ, శిశుపాల, బకాసురుల
మించిన ఈ కామాంధుల గుండెలదరచేయుటకు
కట్నం వద్దంటూనే - లాంఛనాల పేరుచెప్పి
ఆడపిల్ల తలిదండ్రుల పీల్చువారి పీచమడుచ
" కదలి "

* అమాయకపు అబలలను మానభంగమొనరించి
నిర్దయతో, నిర్భీతితో, చంపుతున్న నరాధముల
మహిషాసుర మర్దనివై, త్రిశూలమ్ము చే ధరించి
మట్టుపెట్టి, మసిచేయగ, కదలిరండి కదలిరండి
నవభారత యువతులార, వీరనారి వనితలార.
" కదలి "

— కనకారావ్ సలాది
ఆకాశవాణి; విశాఖపట్నం.

---

NEWLY OPENED

CHAND PALACE

CHAND PALACE
EXOTIC INDIAN CUISINE
79 Washington Street • Morristown, New Jersey
(201) 539-7433

Buffet & Ala Carte Luncheon
Private Banquet Room For Up To 35 People
Catering
DAILY LUNCHEON & DINNER SPECIALS
Seafood, Vegetarian & Meat Dishes prepared with mild, medium or hot spices. Enjoy authentic Indian tandoori entrees brought sizzling to your table from our charcoal clay oven.

*Bring your own wine*

Open for Dinner 7 Days 5 p.m. to 10:30 p.m.
Lunch Monday thru Saturday 11:30 a.m. to 2:30 p.m.

## కన్నులేలే కంటే మిన్నలేలే

ఏడోరంగు ఏదంటే
ఏ పక్క నించి
అని అడిగావా
వెనక్కి
పరిగెడుతున్న
చెట్లకి
తొందరేమిటో
కనుక్కున్నావా
నవ్వే పాపాయివి
మువ్వేనా సాకేది
కావేరి
అసా
వేరింటి
కాపురంలో
నూపుర నాదం
సరిగా
పదనీ!

నందివాడ
భీమారావు

---

వెంకటయ్య [illegible]

ఆ బాంక్‌వారు, రిక్షా వెనక వైపున, - ఫలానా బాంక్‌వారి ఆర్థిక సహాయంతో - అని వ్రాయించుకు రమ్మన్నారు.

వెంకటయ్య వ్రాయించుకొచ్చాడు. ఏమని వున్నదంటే,- ఫలానా బాంక్‌వారి సహాయార్థం - అని!

—యన్ కోటేశ్వరరావు, గుంటూరు

పెళ్లి చూపులకని రామబ్రహ్మంగారింటికి రంగనాథం వచ్చాడు.

'మీ అమ్మాయికి కుడికన్ను మెల్లలా వుందే!' అన్నాడు రంగనాథం, పిల్లని చూశాక!

'అందుకే కాదుటయ్యా ఏభైవేలు యిస్తామన్నది' - అన్నాడు ఆడపిల్ల తరఫు మధ్యవర్తి.

'రెండు కళ్లూ మెల్ల వున్న అమ్మాయి లేదా వారికి?'

—కె శోభారాణి, బాగలూరు

ఆ సూరిగాడు లేడూ, వాడెప్పుడూ తను గాంధీగారంతటి వాడనంటాడు. తనని ఆదర్శంగా తీసుకోమంటాడు - అని చెప్పుకున్నాడు రమేష్, చిరాకుపడుతూ, విశ్వనాథంతో.

విశ్వనాథం సమాధానపరిచాడు: 'ఎవడో ఒకడు తుపాకీతో కాల్చేసేదాకా వాడంతేలే!'

—ఎయస్ రమేష్, బెంగుళూరు-82

("జగతి" నుండి కృతజ్ఞతలతో).

WHY DO WE SUFFER? This question is the most often heard wherever we go, and for which we do only get the sympathy of others but not a reply properly supported by scriptures. But Hindu scriptures give th following answer:

"Our pleasures and sufferings in this birth are because of our good and bad actions, even though we may not be aware of the past. While enjoying the results of the previous actions, we do some more good and bad deeds, which in turn bear fruit at a later stage and the cycle goes on."

